నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 18 జనవరి 2026 12 పేజీలు




# బల్దియాపై బీజేపీ కన్ను






- కరీంనగర్ కార్పొరేషన్‌పై కన్నేసిన కమలం పార్టీ
- బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యం
- గెలుపు గుర్రాలకే టికెట్లు
- అభ్యర్థుల ఎంపికలో రాజీలేని వైఖరి
- కేంద్ర నిధులతో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం
- సంస్థాగత బలాన్ని పెంచే దిశగా కమలం అడుగులు
- కరీంనగర్ నుంచే రాజకీయ సందేశం
- ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కేంద్ర మంత్రి

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను ఈసారి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని బీజేపీ సమరానికి సిద్ధమవుతోంది. ఎలాగైనా బల్దియాపై పట్టు సాధించి బీజేపీ జెండా ఎగరవేయాలనే స్పష్టమైన లక్ష్యంతో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యూహరచన చేస్తున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కరీంనగర్‌ను బీజేపీ రాజకీయ కేంద్రంగా మార్చడమే ఆయన దీర్ఘకాలిక లక్ష్యంగా కనిపిస్తోంది.ఈ క్రమంలో పార్టీ సంస్థాగత బలాన్ని మరింత పటిష్టం చేయడంపై బీజేపీ దృష్టి సారించింది. డివిజన్ వారీగా బలమైన నాయకులు, ప్రజల్లో పట్టున్న స్థానిక నేతలు, గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థులకే టికెట్లు ఇవ్వాలనే నిర్ణయానికి పార్టీ వచ్చినట్లు సమాచారం. "గెలుపే లక్ష్యం" అనే నినాదంతో ఈసారి అభ్యర్థుల ఎంపికలో రాజీలేని వైఖరి అవలంబించాలని బండి సంజయ్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. (వివరాలు 2లో)

## విద్యార్థి దశ నుంచే క్రీడలకు ప్రోత్సాహం

- గ్రామీణ స్థాయి క్రీడాకారులు ప్రతిభ చూపేలా పోటీల నిర్వహణ
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- సీఎం కప్ పోటీలు ప్రారంభం
- సిరిసిల్లలో టార్చ్ ర్యాలీని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే ప్రారంభం

2లో

సూర్య రాజన్న సిరిసిల్ల



## ధర్మపురికి రానున్న ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు
- కార్యక్రమాలలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2లో

సూర్య ధర్మపురి



## లాటరీ పద్ధతి ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో



# బల్దియాపై బీజేపీ కన్ను

**(మొదటి పేజీ తరువాయి)**



రిజర్వేషన్‌కు అనుగుణంగా అభ్యర్థుల ఎంపిక, సామాజిక సమీకరణలు, స్థానిక సమస్యలపై స్పష్టమైన కార్యాచరణతో ఎన్నికల బరిలోకి దిగాలని బీజేపీ వ్యూహం. గత ఎన్నికల ఫలితాలు, ప్రతి డివిజన్‌లో పార్టీ బలాబలాలపై సమగ్ర విశ్లేషణ చేసి ముందడుగు వేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా యువత, మధ్యతరగతి, వ్యాపార వర్గాలు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా ఓటర్లను ఆకర్షించేలా ప్రత్యేక ప్రచార ప్రణాళిక సిద్ధమవు తోంది. కేంద్ర నిధులతో స్మార్ట్ సిటీ పథకం కింద కరీంనగర్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను బీజేపీ ప్రధాన ప్రచార అస్త్రంగా మలచుకోవాలని భావిస్తోంది. రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్, మౌలిక వసతులు, పట్టణ సౌందర్యీకరణ వంటి పనులను ప్రజల ముందుకు బలంగా తీసుకెళ్లాలని పార్టీ నేతలు నిర్ణయించినట్లు సమాచారం. అలాగే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే నగరానికి నిధులు వచ్చాయనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ కసరత్తు చేస్తోంది. ఇక రాజకీయంగా కూడా బండి సంజయ్ స్వయంగా రంగంలోకి దిగే అవకాశాలపై చర్చ జరుగుతోంది. పార్టీ కార్యక్రమాలు, సమావేశాలు, డివిజన్ స్థాయి సమీక్షల్లో ఆయన ప్రత్యక్షంగా పాల్గొని కేడర్‌ను




ఉత్సాహపరిచే దిశగా ప్రణాళికలు రూపొందుతున్నాయి. "కరీంనగర్ నుంచి బీజేపీ పునరాగమనం" అనే సందేశాన్ని రాష్ట్ర రాజకీయాల్లో బలంగా పంపాలన్నదే పార్టీ లక్ష్యంగా కనిపిస్తోంది. మొత్తంగా చూస్తే, ఈ కార్పొరేషన్ ఎన్నికలు కేవలం స్థానిక సంస్థ ఎన్నికలకే పరిమితం కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో కీలక ప్రభావం చూపే పోరాటంగా మారే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బండి సంజయ్ నాయకత్వంలో బీజేపీ ఎంతవరకు బల్దియాపై పట్టు సాధిస్తుందన్నది, రాబోయే రోజుల్లో తెలంగాణ పట్టణ రాజకీయాల దిశను నిర్ణయించే అంశంగా మారనుంది.

# విద్యార్థి దశ నుంచే క్రీడలకు ప్రోత్సాహం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

విద్యార్థి దశ నుంచే క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సీఎం కప్ పోటీల ప్రారంభం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి ప్రారంభించారు. అంబేద్కర్ చౌక్ నుంచి నేతన్న విగ్రహం వరకు విప్, ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ, అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఒలింపిక్స్ లో దేశం నుంచి ఎక్కువ సంఖ్యలో పతకాలు సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రజా ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. సీఎం కప్ పేరిట రాష్ట్రంలోని గ్రామ స్థాయి నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించేలా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. వివిధ క్రీడ విభాగాల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుంచి షెడ్యూల్ ప్రకారం పోటీలు నిర్వహిస్తుందని వివరించారు. క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు, శిక్షణ అందిస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తుందని, యువత,




విద్యార్థులకు ఉత్తమ శిక్షణ, ఉపాధి కల్పించే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలియజేశారు. -రాష్ట్రస్థాయిలో ఎక్కువ పతకాలు సాధించాలి. జిల్లాలోని విద్యార్థులు, యువత సీఎం కప్ పోటీల్లో పాల్గొని ఎక్కువ సంఖ్యలో పతకాలు సాధించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. సీఎం కప్ పోటీల ప్రారంభోత్సవం సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్లు తక్కువ ఉపయోగించాలని, క్రీడలు, మైదానాల్లో ఎక్కువ సమయం గడపాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడంతో శారీరక దారుఢ్యం, పాజిటివ్ ఎనర్జీ పెరుగుతుందని తెలిపారు. సీఎం కప్ టార్చ్ ర్యాలీ సిరిసిల్లలో మొదలై జిల్లాలోని అన్ని మండలాల్లో సాయంత్రం వరకు పూర్తి అవుతుందని తెలిపారు. జిల్లా నుంచి విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించేలా జిల్లా క్రీడల, విద్యా శాఖ ఆధ్వర్యంలో శిక్షణ అందిస్తామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం జిల్లాలో మొత్తం 34 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి పోటీలు నిర్వహించి.. రాష్ట్రస్థాయికి పంపిస్తామని పేర్కొన్నారు. అన్ని క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించి జిల్లా నుంచి టీమ్ లను వచ్చే నెలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని పేర్కొన్నారు. క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వివరించారు. విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ లెవల్లో ఈ నెల 17 నుంచి 22 వ తేదీ వరకు, మండల, మున్సిపాలిటీ జోనల్ లెవెల్ లో ఈ నెల 28 నుంచి 31 వరకు, జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 9 నుండి 12వ తేదీ వరకు, రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 20 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

లాటరీ పద్దతి ద్వారా జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డు, డివిజన్ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. మున్సిపల్ వార్డు, డివిజన్ లను రిజర్వేషన్ వారీగా కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 124 వార్డులలో 50 శాతం మహిళలకు కేటాయిస్తున్నట్లు, వీటిని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా పద్ధతిలో ఖరారు చేశామని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల వార్డు సంఖ్య లో మార్పులు



లేకపోవడంతో గత ఎన్నికల మాదిరిగానే ఎస్సి, ఎస్టీ, బీసీ లకు సీట్లను రిజర్వు చేశామని , రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య 50 నుంచి 60 కు పెరగడంతో ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సి, ఎస్టీ సీట్లు, బీసి సీట్లను బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా కేటాయింపులు చేపట్టామని అన్నారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల పరిధిలో రోటేషన్ పద్దతిలో రిజర్వేషన్ వార్డుల కేటాయింపు ఉంటుందని, రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య పెరిగినందున రిజర్వేషన్ సీట్లు పునరావృతం అయ్యే అవకాశం ఉండవచ్చుని అన్నారు. ఎస్సీలకు రామగుండం లో 13, పెద్దపల్లిలో 4, మంథని లో 2, సుల్తానాబాద్ లో 2 , ఎస్టీ లకు రామగుండం లో 1, పెద్దపల్లిలో 1, మంథని లో 1, సుల్తానాబాద్ లో 1, బీసీలకు రామగుండం లో 16, పెద్దపల్లిలో 13, మంథని లో 3, సుల్తానాబాద్ లో 4 స్థానాలు రిజర్వ్ అయ్యాయని అన్నారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లక్కీ డ్రా ద్వారా మహిళలకు వార్డుల కేటాయింపు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ , మున్సిపల్ కమిషనర్లు, వెంకటేష్, రమేష్, మనోహర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## లాటరీ పద్ధతి ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

లాటరీ పద్దతి ద్వారా జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పొరేషన్ కు మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చొప్పదండి హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో, కరీంనగర్ కార్పొరేషన్ లో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫోల్ దేశాయ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురికి రానున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**సూర్య ధర్మపురి**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధర్మపురి పర్యటన నేపథ్యంలో శనివారం పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 20న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ధర్మపురి మండల కేంద్రానికి రానున్నారని తెలిపారు. ఆయన పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్మపురి ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా రూ. 200 కోట్లతో యంగ్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం, గోదావరి నది కలుషితం కాకుండా 17 కోట్లు రూపాయలతో సివరేజ్ ప్లాంట్ ఏర్పాటు శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. టిఎఫ్ ఐడి ద్వారా రూ. 15 కోట్లతో ధర్మపురి పట్టణంలో అనేక పనులు చేశామన్నారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్ల మార్పు, కొత్త స్తంభాల ఏర్పాట్లకు రూ.4 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ధర్మపురి పట్టణంలోని అన్ని కుల సంఘ భవనాల నిర్మాణానికి రూ. 2 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ధర్మపురి నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు చిలుముల లక్ష్మణ్, సీపతి సత్యనారాయణ, సుముక్, సింహరాజు ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల సదన్ బాలికలను దత్తత ఇచ్చిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ బాల సదనం నుండి ఇద్దరి పిల్లలను (9సం.లు - 12సం.లు) హైదరాబాద్‌కు చెందిన దంపతులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా శనివారం దత్తత ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. అనాథ శిశువుల దత్తత, రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.ఓ దుర్దాన పర్వీన్, సి.డబ్ల్యు.సి చైర్ పర్సన్ దనలక్ష్మి, శిశు గృహ మేనేజర్(ఇంచార్జి) తేజస్వి, రాజ్ కుమార్, బాలసదనం-సూపరింటెండెంట్ సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే మేడారం ప్రసాదం

**సూర్య కరీంనగర్**

మేడారం జాతరకు వెళ్లలేని భక్తుల కోసం TGSRTC వినూత్న సేవలను ప్రారంభించింది. కేవలం రూ.299 చెల్లిస్తే అమ్మవార్ల ప్రసాదం ఇంటి వద్దకే అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ ప్రసాద ప్యాకెట్‌లో అమ్మవార్ల ఫోటో, పసుపు, కుంకుమ, బెల్లం ఉండి భక్తులకు సురక్షితంగా డెలివరీ చేయబడుతుంది. ఈ సేవలు 16-01-2026 నుంచి 31-01-2026 వరకు అందుబాటులో ఉంటాయని TGSRTC అధికారులు తెలిపారు. ఆన్లైన్ బుకింగ్ కోసం www.tgsrtclogistics.co.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని, మరిన్ని వివరాలకు 9154298581, 9154298561, 9154298559 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని వెంకటనారాయణ (ATM-లాజిస్టిక్స్, కరీంనగర్ జోన్), జి. రాజు (RME) ఒక ప్రకటనలో కోరారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
ఆదివారం 18 జనవరి 2026 

# సిరిసిల్ల పీఠం... మళ్లీ 'మహిళ'కే!

- మున్సిపల్ ఛైర్ పర్సన్ రిజర్వేషన్ ఖరారు... వీడిన ఉత్కంఠ
- సిరిసిల్ల బల్దియాపై కొనసాగుతున్న 'ఆడబిడ్డ'ల ఆధిపత్యం
- 1987 నుంచి ఒక్కసారి మినహా.. మహిళలదే అధికారం
- 39 వార్డులకు రిజర్వేషన్లు ఖరారు చేసిన అధికారులు




**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రమైన సిరిసిల్ల మున్సిపాలిటీపై మరోసారి మహిళా జెండా ఎగరనుంది. మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లపై గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాన్ని 'జనరల్ మహిళ'కు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శనివారం జిల్లా కలెక్టర్ వార్డుల వారీగా రిజర్వేషన్లను అధికారికంగా ప్రకటించడంతో ఎన్నికల సందడి మొదలైంది. మరో వారం రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడి, ఫిబ్రవరి నెలలో ఎన్నికల పూర్తవుతాయన్న ఊహాగానాలతో రిజర్వేషన్లపై గత కొంతకాలంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. తాజాగా సిరిసిల్ల మున్సిపల్ స్థానం జనరల్ మహిళకు రిజర్వు కావడంతో పాటు 39 వార్డుల రిజర్వేషన్లను ప్రకటించడంతో ఎన్నికల వేడి మొదలైంది.

**- మహిళలదే హవా.. ఆ ఒక్కసారి తప్ప!**

సిరిసిల్ల మున్సిపాలిటీ చరిత్రను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయం వెలుగులోకి వస్తుంది. 1987లో సిరిసిల్ల పూర్తిస్థాయి మున్సిపాలిటీగా





ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు ఇక్కడ మహిళలదే ఏకఛత్రాధిపత్యం కొనసాగుతోంది. ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో కేవలం ఒక్కసారి మినహా (2000-2005), మిగిలిన అన్ని పర్యాయాలు మహిళలే చైర్‌పర్సన్ పీఠాన్ని అధిష్టించారు. తాజా రిజర్వేషన్ కూడా మహిళకే ఖరారు కావడంతో ఈ సెంటిమెంట్ బలంగా ఉందని మరోసారి రుజువైంది. 1988-1992లో రుద్ర సత్తమ్మ (మొదటి చైర్‌పర్సన్),1995-2000 గుండ్లపల్లి సరోజన,2000-2005 ఆడెపు రవీందర్ (ఏకైక పురుష చైర్మన్),2005-2010 గుడ్ల మంజుల,2014-2019 సామల పావని,2020-2025 జిందం కళ (చక్రపాణి)లు సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్‌లుగా ఎన్నికై పాలనలో తమ మార్కు చూపించారు.

**- వార్డుల రిజర్వేషన్ల లెక్కలివే...**

మొత్తం 39 వార్డులు ఉన్న సిరిసిల్ల మున్సిపాలిటీలో 50 శాతం రిజర్వేషన్లు మహిళలకు వర్తింపజేశారు. తాజా ప్రకటన ప్రకారం 19 వార్డులు మహిళలకు కేటాయించారు. సామాజిక వర్గాల వారీగా పరిశీలిస్తే: బీసీ 15 వార్డులు, ఎస్సీ 3 వార్డులు, ఎస్టీ 1 వార్డు, మిగిలినవి జనరల్ స్థానాలుగా ఉన్నాయి.

**- రాజకీయ వర్గాల్లో మొదలైన సందడి**

గత కొంతకాలంగా మున్సిపల్ రిజర్వేషన్లపై ఉత్కంఠతో ఎదురుచూస్తున్న ఆశావాహుల్లో తాజా ప్రకటనతో సందడి నెలకొంది. తమ వార్డుకు వచ్చిన రిజర్వేషన్ల ప్రకారం పోటీపడేందుకు సమాయత్తమవుతున్నారు రాజకీయ పార్టీలు సైతం ఆయా రిజర్వేషన్ల మేరకు సమర్థులైన అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో పడ్డాయి. మరో వైపు చైర్మన్ పీఠం జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో అన్ని ప్రధాన పార్టీల్లో (బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ) ఆశావహుల సంఖ్య పెరిగింది. జనరల్ మహిళ కాటగిరీ కావడంతో ఓసీలతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన మహిళలు కూడా పోటీ పడే అవకాశం ఉంది. దీంతో టికెట్ల కోసం నేతలు తమ భార్యలు, కుటుంబ సభ్యుల పేర్లను తెరపైకి తెస్తూ అధిష్టానం వద్ద లాబీయింగ్ మొదలుపెట్టారు.

**- మారనున్న సమీకరణాలు**

మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు కావడంతో పట్టణంలో పార్టీల సమీకరణాలు మారనున్నాయి. ఇంతవరకు గతంలోని రిజర్వేషన్లే కొనసాగుతాయని నమ్ముతూ వచ్చిన అభ్యర్థులు ఆ మేరకు వార్డులో ప్రయత్నాలు మొదలుపెట్టారు. కాగా ప్రస్తుతం రిజర్వేషన్లు మారడంతో అభ్యర్థులు తమ కుటుంబ సభ్యులను ఒప్పించే పనిలో పడ్డారు. మరో వారం రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందన్న ఊహాగానాలతో ఆశావాహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. ఏది ఏమైనా గత 3 దశాబ్దాలుగా మహిళలే సిరిసిల్ల పట్టణాన్ని ఏలుతుండటంతో, రాబోయే ఎన్నికల్లో పట్టణ అభివృద్ధిపై మహిళా నేతల విజన్ ఎలా ఉండబోతోందనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

## క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలు

**- సర్పంచ్ నల్ల మోహన్**

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రానికి సీఎం కప్ టార్చ్ ర్యాలీ చేరుకోగా బోయిన్పల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వద్ద ఘన స్వాగతం పలుకుతూ గ్రామపంచాయతీ నుండి ప్రభుత్వ పాఠశాల వరకు అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు యువతతో కలిసి ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెల్లడించారు యువత ఈ అవకాశాన్ని సద్విని చేసుకొని మండలానికి గుర్తింపు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, సేస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**- చందుర్తి ఎస్ఐ జె. రమేష్**

**సూర్య చందుర్తి**



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చందుర్తి ఎస్ఐ రమేష్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే ఆదేశానుసారం నిర్వహిస్తున్న అరైయ్ అండ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలం మూడ పెల్లి గ్రామంలోని రైతు వేదికలో శనివారం రోజున చందుర్తి పోలీస్ శాఖ వారు మాదకద్రవ్యాల నిర్మూలన అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ మత్తు పానీయాలకు మాదకద్రవ్యాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గంజాయిని సేవించిన విక్రయించిన కఠినమైన చర్యలు తప్పవని యువత సన్మార్గంలో నడిచి అన్ని రంగాలలో ఎదగాలని ఈ సందర్భంగా అన్నారు.మద్యం సేవించి వాహనాలను నడపవద్దని మద్యం సేవించి వాహనాలను నడిపినట్లయితే ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరుగుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్ లో కేసులు నమోదు అవుతాయని వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, చందుర్తి ఎంపీ ఓ ప్రదీప్ కుమార్, వార్డు సభ్యులు, కార్యదర్శి,పోలీస్ సిబ్బంది యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవులు రాజకీయంగా ఎదగాలి

**- మల్లుపల్లి సర్పంచ్ సత్తయ్య యాదవ్, యాదవ వార్డు సభ్యుల సన్మానం**

**- అఖిలభారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు కృష్ణకాంత్ యాదవ్**

**సూర్య గంభీరావుపేట**

యాదవులు రాజకీయంగా ఎదిగి ఐక్యతతో ఉండాలని అఖిలభారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ కోరారు. శనివారం గంభీరావుపేట మండలం మల్లు పల్లి గ్రామ సర్పంచ్ సత్తయ్య యాదవ్ తోపాటు యాదవ వార్డు సభ్యులను మండల యాదవ సంఘం కమిటీ నాయకులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మామిళ్ల రాజు యాదవ్ బురవేణి రాజు యాదవ్ కొక్కు వెంకటి యాదవ్ ఎక్కల దేవి చంద్రం యాదవ్ యాదవ సంఘం మల్లుపల్లి అధ్యక్షులు ఊరతి రాజయ్య యాదవ్ వార్డు మెంబర్లు బురవేణి రేవతి పరశురాములు యాదవ్ బురవేణి మహేష్ యాదవ్ మారవెని సత్తి యాదవ్ కొమురయ్య అరవింద్ ఉన్నారు.



## రామలింగేశ్వర స్వామి మహోత్సవంలో "మాజీ ఎమ్మెల్యే రసమయి" పూజలు

**సూర్య ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం జంగంరెడ్డిపల్లే గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భాగంగా మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుకున్నారు.రసమయికి ఘనంగా మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ అర్చకులు, ఆలయకమిటి స్వాగతశీ పలికారు. శాలువ కప్పి ఆలయం చిత్రపటాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవానికి ప్రతి సంవత్సరం ఉవ్వెత్తున ఇక్కడికి మండల ప్రజలే కాక, వివిధ జిల్లాల నుండి వచ్చి ఆ స్వామి వారిని దర్శించుకుంటారని,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రతి సంవత్సరం ఆలయ అభివృద్ధి కొరకు కృషి చేసామని గుర్తుకు చేశారు. జడ్పి మాజీ వైస్ చైర్మేన్ సిద్దం వేణు,మండల బి ఆర్ ఏస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మొక్క నాటిన విద్యార్థిని పొన్నం రుచిత

**సూర్య బోయినపల్లి**



మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగొండలో తన పుట్టినరోజు పురస్కరించుకొని గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్ మున్నూరుకాపు అధ్యక్షులు బుర్ర రాజు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారి ఇంటి ఆవరణలో మొక్క నాటిన పొన్నం విద్యార్థిని రుచిత. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్ మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పర్యావరణ పరిరక్షణలో ప్రతి మొక్కలు నాటాలని భావితరాలకు పచ్చని వాతావరణాన్ని అందించాలని అందులో భాగంగా మొక్క నాటడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న పొన్నం తిరుపతి, కట్ట నర్సింగం, పిట్టల మల్లేశం, పొన్నం శేఖర్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి కృషి

## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల ఎస్.కె.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ఎస్.కె.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల జగిత్యాల యాజమాన్యం అధ్యాపక బృందం, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని కళాశాల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల కోసం మహిళలు పురుషులకు వేర్వేరు వసతి గృహాలు (హాస్టల్స్), ఆడిటోరియం నిర్మాణం, అలాగే కొత్త పీజీ కోర్సుల మంజూరు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రిని అభ్యర్థించారు. ఈ సదుపాయాలు అమలులోకి వస్తే, జగిత్యాల ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య మరింత అందుబాటులోకి వస్తుందని వివరించారు. వినతిపత్రానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్.కె.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల విద్యార్థులు సిబ్బంది అంతా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూల స్పందనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిపాదిత వసతులు విద్యా విస్తరణలు త్వరలోనే అమలులోకి వచ్చి, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతాయని కళాశాల వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్, వైస్ ప్రిన్సిపాల్ డా. ఏ. శ్రీనివాస్, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ ఆఫీసర్, జూలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. పర్లపల్లి రాజు, వాణిజ్య విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ అంకం గోవర్ధన్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో హోమ్ మేడ్ పేరిట మోసం

**- కంపెనీ పచ్చళ్లకు సీల్ తీసి ఇంట్లో తయారు చేసినట్లు విక్రయం**

**- కంపెనీ ధర రూ.180 - హోమ్ మేడ్ పేరిట మూడు రేట్లు అధికంగా వసూలు**

**- బాధితుని ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టిన ఫుడ్ ఇన్స్పెక్టర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలో హోమ్ మేడ్ పేరుతో కస్టమర్లను మోసం చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. పట్టణానికి చెందిన నవీన్ కొత్త బస్టాండ్ వద్ద ఉన్న రాజు స్వీట్స్‌కి వెళ్లి, ఇంట్లో తయారు చేసిన పచ్చడి అని నమ్మి ఓ ప్రముఖ కంపెనీలో ఒక కిలో రూ.180కి దొరికేదాన్ని రూ.400కు కొనుగోలు చేశాడు. అయితే ఇంటికి చేరుకుని సీసా మూత తీసి చూస్తే హోమ్ మేడ్ అని చూపించిన పచ్చడిపై అసలు ఓ కంపెనీకి చెందిన సీల్ మార్క్ వుండటంతో మోసం బయటపడింది. బయట స్టిక్కర్‌ను తీసేసినప్పటికీ, లోపల ఉన్న సీల్‌పై ముద్రను తీసేయడం మాత్రం షాప్ యజమాని మర్చిపోవడంతో మోసం బయట పడింది. బయట లభించే ఓ కంపెనీ పచ్చడి ఇంట్లో తయారు చేసినట్లు నటించి, భారీ ధరకు విక్రయించడం దారుణమని బాధితుడు నవీన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. తనలాంటి మరెవ్వరూ మోసపోకూడదని, భారీ బోర్డులు పెట్టి కస్టమర్లను మభ్యపెడుతున్న యజమానిపై అధికారుల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. కాగా బాధితుని ఫిర్యాదు మేరకు శనివారం ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష కొత్త బస్టాండ్ సమీపంలోని రాజు స్వీట్స్ దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. హోమ్ మేడ్ పేరుతో తయారు చేసిన పచ్చళ్లపై గడువు తేదీ, కంపెనీ పేరు లేకపోవడంతో వాటిని సీజ్ చేశారు. ఈ విషయమై దుకాణం యజమానికి బుధవారం వరకు సమాధానం ఇవ్వాలని నోటీసు ఇచ్చారు. ధరల నిర్ధారణ తమ శాఖ పరిధిలోకి రాదని తెలిపారు.

# తలకిందులైన నాయకుల ఆశలు... రిజర్వేషన్ల మార్పు...

## - ఆశవాహుల ఆశపై రిజర్వేషన్ల నీళ్లు

**సూర్య, రాయికల్**




రాయికల్ పురపాలక బరిలో పోటీలో ఉండాలనుకున్న నాయకుల ఆశలు అడి యాసలు అయ్యాయి. కొందరి అభ్యర్థుల ఆశలపై రిజర్వేషన్‌లు నీళ్లు చల్లినట్లయ్యింది. రాయికల్ మున్సిపల్ బరిలో మాజీ కౌన్సిలర్లుతో పాటుగా మరికొంతమంది ఆశవాహులైన అభ్యర్థులు పోటీ చేయడానికి ప్రక్క ప్రణాళికలు సిద్ధంచేసుకున్నారు. ఎవరు ఊహించని విధంగా వార్డుల వారిగా రిజర్వేషన్లు రావడంతో కొంత మంది పోటీ చేసే అభ్యర్థులు నిరాశకు లోనయ్యారు. గతం లో కౌన్సిలర్లు గా పోటీ చేసి గెలిచినా నాయకులు తమకు అదే వార్డులో రిజర్వేషన్ అనుకూలస్తుందని, ప్రచారం మొదలెట్టిన నాయకులకు అనుకూలంగా రిజర్వేషన్ రాకపోవడంతో తలలు పట్టుకుంటున్నారు. తమ వార్డుల్లో పోటీ పడి ప్రచారం నిర్వహించిన నాయకులకు అనుకూలంగా రిజర్వేషన్ రాకపోవడంతో అయోమయంలో పడిపోయారు. గతంలో కంటే భిన్నంగా రిజర్వేషన్ లు రావడంతో అటు అధికార పార్టీ, ఇటు ప్రతిపక్ష పార్టీల నాయకులు గెలిచే అభ్యర్థుల కోసం వేట కొనసాగిస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ పీఠం జనరల్ కేటాయించడం తో పోటీ ఈ సారి రసవత్తరంగా మారనుంది.

**- రాయికల్ మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్లు:**

1 వార్డు బీసీ మహిళ, 2 వార్డు బీసీ జనరల్, 3వార్డు ఎస్టీ జనరల్, 4వార్డు జనరల్ మహిళ, 5వార్డు జనరల్ మహిళ, 6వార్డు బీసీ మహిళ, 7వార్డు బీసీ జనరల్, 8వార్డు జనరల్, 9వార్డు జనరల్ మహిళ, 10వార్డు జనరల్ మహిళ, 11 వార్డు ఎస్సీ జనరల్, 12వార్డు జనరల్‌గా రిజర్వేషన్‌లు కేటాయించారు. కాగా మున్సిపల్ చైర్మన్ పీఠం జనరల్ కేటాయించడంతో ఈ సారి పోటీ రసవత్తరంగా మారనుంది.

### తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా గాంధారి సుజాత

**సూర్య కోరుట్ల**



తెలంగాణ రాష్ట్ర వార్డుమెంబర్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జక్కని పరంధాములు గాంధారి సుజాతను తెలంగాణ ప్రాంత వార్డుమెంబర్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గాంధారి సుజాత మాట్లాడుతూ వార్డుమెంబర్లు అందరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ వారి హక్కుల సాధనకై, ప్రజా సమస్యలపై పోరాడుతూ, రాష్ట్రంలో రాజకీయంగా మహిళా సాధికారికతకి కృషి చేస్తానని అదే విధంగా ముఖ్యంగా వార్డుమెంబర్లకి గౌరవవేతనం కోసం రాష్ట్ర స్థాయిలో వార్డుమెంబర్లని ఏకం చేసి ముందుకు సాగుతానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వార్డుమెంబర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నవీన్ రాష్ట్ర అధ్యక్షులు పరంధా ములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల అక్షయ్ కుమార్, గాంధారి మనోహర చారి, శ్రీనివాస్, నిరంజన్, దీపక్ పాల్గొన్నారు.

### కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**సూర్య కోరుట్ల రూరల్**



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ మరియు కోరుట్ల మండలానికి సంబంధించిన 1,59,18,444/- రూపాయల విలువగల 159 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారాక్ చెక్కులను లబ్ధిదారులకు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ కోరుట్ల మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు వన తడుపుల అంజయ్య కల్లూరు గ్రామంలోని నవ్యకు కళ్యాణ లక్ష్మి అందజేశారు. పలు గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపి పంపిణీ ఎమ్మెల్యే అందజేశారు. కల్లూరు గ్రామానికి చెందిన అందే శోభ కూతురు నవ్యకు అలాగే వన తడుపుల రాజు కూతురు సుస్మిత కు ఈ యొక్క చెక్కులను అందజేయడం జరిగిందని ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ మరియు నూతన సర్పంచులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మండలంలోని గ్రామాల సర్పంచులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన సమస్యల గూర్చి ప్రజాప్రతినిధుల దృష్టికి

**సూర్య,రాయికల్**



ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాయికల్ మండల అధ్యక్షులు గూగ్లావత్ చిరంజీవి, ఎమ్మెల్సీ రాములు నాయక్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని కలిసి మండలంలో గిరిజనులకు కావలసిన వసతుల గురించి విన్నవించారు. రాయికల్ మండల కేంద్రంలో బంజారా ఆరాధ్య దైవం అయినటువంటి జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ, దానితోపాటుగా మండలంలోని వడ్డే లింగాపూర్ లో మినీ గురుకుల పాఠశాల ఉంది. విశాలమైన భవనం వసతులు కలిగి ఉన్న ఐదవ తరగతి వరకు పరిమితి ఉండడం ఇబ్బందికరంగా ఉంది పై స్థాయి తరగతులు ఇంటర్ వరకు పెంచాలని అన్ని వసతులు ఇక్కడ అనుగుణంగా ఉన్నాయని నాయకులు ఎమ్మెల్సీ ల దృష్టికి తీసుకెళ్లారు. కచ్చితంగా రాబోవు రోజులలో మండల కేంద్రంలో జగదాంబ సేవలాల్ మహారాజ్ ఆలయం నిర్మిస్తామని, మినీ గురుకుల పాఠశాలను ఇంటర్మీడియట్ పాఠశాల చేసే విధంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని ఎమ్మెల్సీలు హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. గిరిజన మంత్రి ఉన్నటువంటి జిల్లాలో గురుకుల పాఠశాలలో సరైన వసతులు లేకపోవడం బాధాకరమని, మంత్రి ఇట్టి విషయంపై దృష్టి పెట్టి దీన్ని వెంటనే నెరవేర్చే విధంగా ఆలోచన చేయాలని మండల అధ్యక్షులు చిరంజీవి నాయక్ కోరారు.

### మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల భారత్ సురక్ష సమితి నాయకులు సంబరాలు

**సూర్య జగిత్యాల అర్బన్**



మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం పట్ల భారత్ సురక్ష సమితి నాయకులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నార్ను. నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కూటమి నాయకత్వంలో మహారాష్ట్‌లో ఘనవిజయం సాధించిందని అత్యధిక మెజార్టీతో బిజెపి అభ్యర్థులను గెలిపించినశీదుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహారాష్ట్ర ప్రజలు ప్రజాస్వామ్య బద్ధమైన పాలనను కోరుకున్నారు అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు వద్దని నిశ్చయించుకున్నారని అని, మహారాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పల్ సత్యనారాయన, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, మాజీ కౌన్సిలర్ ఆరవ లక్ష్మి, నరెందులూ శ్రీనివాస్, వేముల పోచమల్లు, వేముల దేవరజం, బషెట్టి దుబ్బరజం, గడసు భుమన్న, గంగాధర్, చిలుక రాజన్న తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

ఆదివారం 18 జనవరి 2026 5

# అసెంబ్లీలో ఇప్పటివరకు 27 సార్లు మాట్లాడా...

## - సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు రాజ్ ఠాకూర్ టీం
## - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



సింగరేణి కార్మికులు తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే కార్మికుల సమస్యలతో పాటు స్థానిక సమస్యలపై ఇప్పటివరకు 27 సార్లు మాట్లాడడం జరిగిందని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు జిడికె-2 ఇంక్లయిన్ రాజ్ ఠాకూర్ టీం నాయకులు కత్రోజ్ మోహన్ బాబు, సాయికుమార్, భాస్కర్ కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గని కార్మికుల ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా 2ఏ గని కార్మికులు 2ఏ మోరి వద్దకు బైక్ ర్యాలీగా వచ్చి ద్వారా స్వాగతం పలికారు. తదుపరి గని ఆవరణలోని అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల ప్రేమ, ఆప్యాయతకు దాసోహం అని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తదుపరి మొదటిసారి అసెంబ్లీకి వెళ్లే సమయంలో సింగరేణి కార్మికుడు నిత్యం ధరించే దుస్తులు, వస్తువులతో వెళ్లి సింగరేణి కార్మికుల కీర్తి ప్రతిష్టలను పెంచడం జరిగిందని చెప్పుకొచ్చారు. రామగుండం ప్రాంతాన్ని బొందల గడ్డగా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం మార్చినప్పటికీ, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధిలో ముందుకు దూసుకు వెళ్లడం జరుగుతుందని చెప్పారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, డిపెండెంట్ ఉద్యోగాల కొనసాగింపు, విజిలెన్స్, మారుపేర్ల కు సంబంధించిన సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మన సింగరేణి నిధులు సిద్దిపేట, సిరిసిల్ల,గజ్వేల్ లాంటి ప్రాంతాలకు కేటాయించే వారిని కానీ ఇప్పుడు అందరి సహకారంతో మన ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. గుండె సంబంధిత సమస్యలను నిర్ధారించడానికి, చికిత్స చేయడానికి క్యాథ్ ల్యాబ్ ను ఇక్కడ సింగరేణి ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు రాజ్ ఠాకూర్ టీం పనిచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.రాజ్ ఠాకూర్ టీం సభ్యులు ప్రతి సింగరేణి కార్మికునికి అండగా ఉంటారని, సింగరేణి సంస్థను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాజ్ ఠాకూర్ టీం సభ్యులు సింగరేణి శ్రీనన్న, జనగామ శ్రీనివాస్, అరగంటి క్రిష్ణా, రసమళ్ల కిరణ్ తోపాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా బాటలో విద్యుత్ సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపట్టిన ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని పలు విద్యుత్ సమస్యలను మంథని ఏడిఈ వంగల వెంకటనారాయణ ఆధ్వర్యంలో పరిశీలించారు. ప్రజల నుండి నేరుగా విని పిస్తున్న సమస్యలను క్షుణ్ణంగా గమనిస్తూ, తక్షణ చర్యలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా బాట కార్యక్రమం ద్వారా సమస్యలను కార్యాలయాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలన్న ప్రభుత్వ ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోందని పాల్గొన్న ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్, కమాన్‌పూర్ ఏఇ అశోక్,వార్డు సభ్యులు పచ్చునూరి రాజ్ కుమార్, గుంజపడుగు నవీన్, గొట్టె సరిత-సంపత్, నాయకులు గుర్రం లక్ష్మీమల్లు,తోట రాజ్ కుమార్,విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాగినేడు శివాలయం కమిటీ చైర్మన్‌గా గుమ్మడి విజయ్ ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలం లోని రాగినేడు శివాలయం కమిటీ చైర్మన్ గా గుమ్మడి విజయ్ ని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం గ్రామ సర్పంచ్ సోమకుమార్ మరియు శివాలయం అధ్యక్షులు పోతురాజుల భూమయ్య ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు మరియు ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే మహా శివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, గ్రామ ప్రజలందరి సహకారంతో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. శివరాత్రి ఉత్సవాల అనంతరం చైర్మన్ విజయ్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాదల వీరన్న, తాళ్ల లక్ష్మణ్, గ్రామ పెద్దలు పి. సత్యనారాయణ, కె. నర్సయ్య, ఎం. కనకయ్య, జగన్నాథం, ముత్తయ్య, ఆనందం, మరియు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫార్మసీలో డాక్టరేట్ అందుకున్న సబ్బితం గ్రామస్థుడు


**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన పులిపాక శంకరయ్య ఫార్మసీ విభాగం లో డాక్టరేట్ అందుకున్నా రు. పంజాబ్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ నుండి డాక్టర్ ఆశిష్ సుత్తి, డాక్టర్ ఎం.రవికుమార్ పర్య వేక్షణలో ఆయన సమర్పించిన పరిశోధనాత్మక గ్రంథం డెవలప్‌మెంట్, ఆప్టిమైజేషన్, క్యారెక్టరైజేషన్ ఆఫ్ నానో ఫార్ములేషన్స్ ఆఫ్ ఆల్బినియా మ్యూటికా అండ్ ట్రేడ్‌స్కాంటియా స్పాథేసియా యాంటీ-డయాబెటిక్ యాక్టివిటీకి గానూ పురస్కారం లభించింది. యూనివర్సిటీ 12వ స్నాతకోత్సవంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అశోక్ కుమార్ మిట్టల్ చేతుల మీదుగా శంకరయ్య డాక్టరేట్ అందుకున్నారు. పేద కుటుంబానికి చెందిన పులిపాక మధునమ్మ- నర్సయ్య దంపతుల కుమారుడైన శంకరయ్య పదవ తరగతి వరకు పెద్దపల్లి ఇండియన్ మిషన్ సెకండరీ పాఠశాల, ఇంటర్మీడియట్ పెద్దపల్లి ప్రభుత్వ కళాశాలలో, తర్వాత హైదరాబాదులోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ కళాశాలలో బిఫార్మసీ, వరంగల్ లోని వాగ్దేవి ఫార్మసీ కాలేజీలో ఎంఫార్మసీ పూర్తి చేశారు. ప్రస్తుతం హైదరాబాదులోని ప్రయివేటు కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్నా రు. శంకరయ్యకు డాక్టరేట్ పురస్కారం లభించడం పట్ల మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా దేశిని రాజేశం ఎన్నిక

**సూర్య, ముత్తారం**



కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా దేశిని రాజేశం ఎన్నిక. తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో అడవి శ్రీరాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా దేశిని రాజేశం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ముత్తారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజీద పాషా, గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్, ఉప సర్పంచ్ అనవేన హరిత తిరుపతి, వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నూతన అధ్యక్షుడు దేశిని రాజేశం కు శుభాకాంక్షలు తెలిపారు. రాజేశం మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ బాధ్యత అప్పజెప్పిన శ్రీధర్ బాబుకు, శ్రీను బాబుకు,మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీకి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## రిటైర్డ్ ఆర్మీ జవాన్‌కు సన్మానం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని మారేడుగొండ గ్రామంలో ఆర్మీ జవాన్ నాగుల మల్యాల శ్రీనివాస్ రిటైర్మెంట్ సందర్భంగా గ్రామ సర్పంచి దేవేంద్ర నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు గ్రామ సభ నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాలపై తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈరవేణి రవి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు పై నడిపిన కేజీవీల్ ట్రాక్టర్‌కు జరిమానా

**సూర్య-ఎలిగేడు**



మండలం లోని శివపల్లి శనివారం నిబంధనలను అతిక్రమించి కె జి విల్ ట్రాక్టర్లు రోడ్డు పై తీసుకెళుతున్న జక్కుల రాయమల్లు ట్రాక్టర్ శుక్రవారం సాయంత్రం పోలీస్ పెట్రోలింగ్ చేస్తుండగా ఎలిగేడు ఎస్ఐ మధుకర్ పట్టుకొని తహసీల్దార్‌కు అప్పగించగా తహసీల్దార్ రూ.5 వేల జరిమానా విధించినది ఆయన తెలిపారు. ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే ట్రాక్టర్ యజమానులకు సూచించారు. అయినా వారిలో మార్పు రాలేదని ఇంకా ఎక్కడైనా రోడ్లపై కె జి విల్ ట్రాక్టర్లను నడుప వద్దని వారు సూచించారు.

## మద్యపానం, ప్లాస్టిక్ రహిత గ్రామంగా రాంపల్లిగా తీర్మానం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ సంపత్ రావు ఆధ్వర్యంలో జరిగిన మొట్టమొదటి గ్రామ సభలో గ్రామంలో మద్యం నిషేధం, మరియు ప్లాస్టిక్ కవర్లు ప్లేట్లు నిషేధించినట్లు తీర్మానం చేశారు. ఈ సభకు పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన సమక్షంలో తీర్మానాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లేశం మాట్లాడుతూ గ్రామంలో మద్యపాన నిషేధం అమలు, ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్మానం చేయడం పట్ల అభినందించారు. తద్వారా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉంటాయని తెలిపారు. అలాగే రోడ్లపై ట్రాక్టర్లు కేజీ వీల్స్ తిరగడం వల్ల రోడ్లు శిథిలం అవుతాయని, ఇలా తిరిగినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తంజావూరు సోనియా, సిబ్బంది పాల్గొన్నారు.

## దరియాపూర్ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్

**- ప్రిన్సిపాల్ కె. సంతోష్ కుమార్**

**సూర్య ముత్తారం**

దరియాపూర్ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్. తెలంగాణ మోడల్ స్కూల్స్ 2026-27 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి ప్రవేశాలు, 7వ తరగతి నుండి 10వ తరగతుల ఖాళీ సీట్ల భర్తీ కోసం మోడల్ స్కూల్స్ అడ్మిషన్ టెస్ట్-2026 నోటిఫికేషన్ విడుదలైంది. ఆన్‌లైన్ దరఖాస్తులు జనవరి 28 నుండి 28 ఫిబ్రవరి 2026 వరకు స్వీకరిస్తారు. ప్రవేశ పరీక్ష 19 ఏప్రిల్ 2026 ఆదివారం రోజున నిర్వహిస్తారు. 6వ తరగతి పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ నుండి 10వ తరగతుల పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు జరుగుతుంది. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలంగాణ మోడల్ స్కూల్, దరియాపూర్ ప్రిన్సిపాల్ కె. సంతోష్ కుమార్ తెలిపారు.



# మళ్లీ ఎస్సీలనే వరించిన మేయర్ పీఠం

## - రామగుండంలో 60 డివిజన్లకు రిజర్వేషన్‌లు ఖరారు చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠం మళ్లీ ఎస్సీలనే వరించింది. రామగుండం ప్రాంతం 1995లో పురపాలక సంఘంగా ఏర్పడగా మొదటిసారి 1997లో ప్రత్యక్ష ఎన్నికలు జరిగాయి. 2001లో ప్రథమ శ్రేణి, 2010లో ప్రత్యేక శ్రేణి పురపాలక సంఘంగా అభివృద్ధి చెందగా.. 2013లో నగరపాలక ప్రాంతంగా ప్రభుత్వం ప్రకటించింది. ఆ తదుపరి 2014, 2020లో జరిగిన ఎన్నికల్లో ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు మేయర్ పీఠాన్ని అధిరోహించారు. ఇప్పుడు తాజాగా జరగబోయే ఎన్నికల్లో సైతం మేయర్ పీఠం మళ్లీ ఎస్సీలకే వరించడం జరిగింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డు / డివిజన్ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల నిర్వహించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డివిజన్ ల సంఖ్య 50 నుంచి 60 కు పెరగడంతో ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ సీట్లు, బీసి సీట్లను బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధా



రంగా కేటాయింపులు చేపట్టారు. రామగుండం కార్పొరేషన్ మేయర్ స్థానాన్ని ఎస్సీ జనరల్‌కు కేటాయించగా రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 60డివిజన్లకు సంబంధించిన రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఇక్కడ 1వ డివిజన్ జనరల్ మహిళ, 2, 3వ డివిజన్‌లు జనరల్‌కు, 4వ డివిజన్ జనరల్ మహిళకు, 5వ డివిజన్ జనరల్ కు, 6వ డివిజన్ ఎస్సీ మహిళ, 7వ డివిజన్ జనరల్ మహిళ, 8వ డివిజన్ ఎస్సీ మహిళ, 9వ డివిజన్ ఎస్సీ, 10వ డివిజన్ బీసీ జనరల్, 11వ డివిజన్ ఎస్సీ మహిళ, 12వ డివిజన్ బీసీ జనరల్, 13వ డివిజన్ బీసీ మహిళ, 14వ డివిజన్ ఎస్టీ జనరల్, 15, 16, 17వ డివిజన్‌లు జనరల్ మహిళకు కేటాయించారు. అదేవిధంగా 18వ డివిజన్ జనరల్, 19వ డివిజన్ జనరల్ మహిళ, 20వ డివిజన్ జనరల్, 21వ డివిజన్ జనరల్ మహిళ, 22వ డివిజన్ ఎస్సీ మహిళ, 23వ డివిజన్ జనరల్, 24వ డివిజన్ జనరల్ మహిళ, 25వ డివిజన్ జనరల్, 26వ డివిజన్ జనరల్ మహిళ, 27వ డివిజన్ బీసీ మహిళ, 28వ డివిజన్ బీసీ జనరల్, 29వ డివిజన్ జనరల్ మహిళ, 30వ డివిజన్ బీసీ జనరల్, 31, 32వ డివిజన్‌లు జనరల్ మహిళకు, 33వ డివిజన్ ఎస్సీ జనరల్, 34వ డివిజన్ జనరల్ మహిళకు, 35వ డివిజన్ బీసీ మహిళకు, 36వ డివిజన్ ఎస్సీ మహిళకు కేటాయించారు. అలాగే 37వ డివిజన్ జనరల్, 38వ డివిజన్ ఎస్సీ జనరల్, 39, 40వ డివిజన్‌లు బీసీ మహిలకు, 41వ డివిజన్ ఎస్సీ జనరల్ కు, 42వ డివిజన్ జనరల్ మహిళకు, 43, 44వ డివిజన్‌లు ఎస్సీ జనరల్‌కు, 45వ డివిజన్ జనరల్‌కు, 46వ డివిజన్ ఎస్సీ జనరల్, 47వ డివిజన్ బీసీ జనరల్, 48వ డివిజన్ ఎస్సీ మహిళ, 49, 50వ డివిజన్‌లు జనరల్‌కు, 51వ డివిజన్ బీసీ మహిలకు, 52వ డివిజన్ జనరల్, 53వ డివిజన్ బీసీ జనరల్, 54వ డివిజన్ జనరల్, 55వ డివిజన్ జనరల్ మహిళకు, 56వ డివిజన్ బీసీ మహిలకు కేటాయించారు. 57వ డివిజన్ జనరల్‌కు, 58, 59వ డివిజన్‌లు బీసీ జనరల్‌కు, 60వ డివిజన్ బీసీ మహిళకు ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

---

# హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ బరిలో పలువురు మహిళలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ స్థానాన్ని ఎస్సీ మహిళకు ఎన్నికల సంఘం కేటాయించడంతో చైర్ పర్సన్ స్థానం కోసం పలువురు మహిళలు పోటీ పడుతున్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీకి మొదటి చైర్మన్‌గా బి. విజయ్ కుమార్, చైర్ పర్సన్‌గా మంద ఉమాదేవి, రెండవసారి చైర్ పర్సన్ గా గందే రాధికలు పని చేశారు. కాగా మారిన రిజర్వేషన్ల ఫలితంగా హుజురాబాద్ చైర్మన్ గిరి ఎస్సీ మహిళలకు కేటాయించడంతో ఎస్సీ మహిళ రిజర్వేషన్ల స్థానంలో నిల్చున్నవారు కాకుండా జనరల్ స్థానాల్లో కూడా ఎస్సీ మహిళలు పోటీ చేసే అవకాశం కనబడుతుంది. ఇప్పటి వరకు చైర్ పర్సన్ రేసులో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కుమార్తె బండ సింధుజ, మాజీ కౌన్సిలర్లు



మారేపల్లి సుశీల, మొలుగు సృజన కుమారి, మాజీ వార్డు సభ్యురాలు ముక్క కనకలక్ష్మి, యేముల పుష్పలత, సొల్లు సునీత ల పేర్లు వినిపిస్తున్నాయి. చైర్ పర్సన్ రేసులో అభ్యర్థులు తాము విజయం సాధించడమే కాకుండా తమ మద్దతుదారులను కూడా గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది. వారికి అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందించడం వల్ల వారు ఎన్నిక కావడం సులభం అవుతుందని అంటున్నారు. వారు గెలవడంతో



పాటు అధిష్టానం ఆశీస్సులు కూడా ఉండాల్సి ఉంటుంది. కాగా బిఆర్ఎస్ పార్టీ నుండి ఎక్కువ పేర్లు వినిపిస్తుండడంతో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎవరి వైపు మొగ్గు చూపుతారో తెలియాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ నుండి యేముల పుష్పలత, సొల్లు సునీత, గొట్టె శ్వేతతో పాటు మరెవరైనా ముందుకు వస్తారో మరికొన్ని రోజులు ఆగితే తెలుస్తుంది. ఏది ఏమైనా రిజర్వేషన్ల మార్పు వల్ల కొత్త రకమైన సందడి నెలకొందని చెప్పవచ్చు.

---

# తొలి హామీని నెరవేర్చిన సర్పంచ్ పొన్నం సునీత - అనిల్‌గౌడ్

## - దీర్ఘకాల సమస్యకు శాశ్వత పరిష్కారం - కృతజ్ఞత తెలుపుతున్న గ్రామస్తులు

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ పొగాకులపల్లి గ్రామ ప్రజలు ఏళ్లుగా మంచినీళ్ల కోసం పడుతున్న సమస్యను ఎట్టకేలకు పరిష్కరించారు.సర్పంచ్ పొన్నం సునీ త-అనిల్‌గౌడ్ ఎన్నికల సమయంలో తమను గెలిపిస్తే పొగాకులపల్లికి నిత్యం తాగునీరు సరఫరా చేస్తానని హామీ ఇచ్చారు.దీంతో గ్రామ ప్రజలు కొత్త మహిళా సర్పంచ్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.మూడు రోజులుగా పనులు చేపట్టిన సర్పంచ్ శనివారం నాటికి పూర్తి చేశారు. గ్రామంలోని మంచి నీటి బావి నుంచి ఇంటింటికీ నీటిని విడుదల చేశారు. గతంలో గ్రామంలో నాలుగు పబ్లిక్ నల్లాలు మాత్రమే ఉండేవి. ఈ నల్లాలకు ఎప్పుడు నీళ్లు వస్తాయో అని ఎదురు చూసేవారు. లేదంటే మినరల్ వాటర్ కొనుకోవాల్సిన పరిస్థితి. సమస్య తీవ్ర తను గుర్తించిన సర్పంచ్ సునీత-అనిల్‌గౌడ్. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మొదటి ప్రాధాన్యతగా మంచినీటి సరఫరాకు చర్యలు చేపట్టారు. దీంతో సర్పంచ్ సునీత-అనిల్‌గౌడ్‌తోపాటు, ఉప సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్, బూడిద కిషోర్, పంచాయతీ కార్యదర్శి ఎండీ అమీర్, వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్, సుధగోని పర్శ రాములు, పోతుగంటి రమేష్, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సుధగోని శ్రవణ్, దుర్గం జంపయ్య, దరిపెల్లి రమేష్, కొల్లిపాక రాజమౌళి, ఉప్పుల శ్రీనివాస్, నిమ్మన గట్టు లక్ష్మయ్య, ముంజం రమేష్, రాధారపు శ్రీనివాస్, జంగ శివ, కటుకూరి రాజయ్య, బొంతల కనకయ్య, బూడిద అనిల్, బొంతల అనిల్ పాల్గొన్నారు.



---

# జమ్మికుంట మున్సిపాలిటీ రిజర్వేషన్లు ఖరారు

## - ఎస్సీ జనరల్ కు చైర్మన్ పీఠం

**సూర్య జమ్మికుంట**




రాజకీయ నేతలు ఆశావాహులు ఎదురుచూస్తున్న జమ్మికుంట మున్సిపాలిటీ రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి.మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్సి జనరల్ రిజర్వేషన్‌కు కేటాయించగా 30 వార్డుల రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు.1వార్డు బిసి మహిళ, 2 వ వార్డు జనరల్ మహిళ, 3 వ వార్డు జనరల్ మహిళ, 4 వార్డు జనరల్, 5 వార్డు ఎస్ సి మహిళ, 6 వార్డు బిసి మహిళ, 7వార్డు జనరల్, 8 వార్డు ఎస్ సి జనరల్, 9 వార్డు జనరల్,10 వార్డు ఎస్ సి మహిళ,11వార్డు బిసి జనరల్,12 వార్డు బిసి మహిళ,13 వార్డు జనరల్ మహిళ,14 వార్డు జనరల్ మహిళ,15 వార్డు జనరల్ మహిళ,16 వార్డు ఎస్ సి జనరల్,17 వార్డు ఎస్ సి జనరల్,18 వార్డు ఎస్‌టీ జనరల్, 19 వార్డు జనరల్, 20 వార్డు జనరల్ మహిళ,21 బిసి జనరల్, 22 వార్డు జనరల్ మహిళ, 23 వార్డు జనరల్,24 వార్డు ఎస్సీ మహిళ, 25 జనరల్ మహిళ, 26 వార్డు బీసీ జనరల్, 27 వార్డు జనరల్, 28 వార్డు బీసీ జనరల్,29 వార్డు బీసీ జనరల్, 30 వార్డు జనరల్ రిజర్వేషన్ కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రతీ బూత్‌ను పటిష్టం చేయండి

## - జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవారెడ్డి

**సూర్య తిమ్మాపూర్**



ప్రతీ బూత్‌ను పటిష్టపర్చేలా బీజేపీ కార్యకర్తలు పని చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవా రెడ్డి సూచించారు. బూత్ నిర్మాన్ అభియాన్ కార్యక్రమం సందర్భంగా శనివారం కొత్తపల్లి లో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన వాసుదేవరెడ్డి మాట్లాడుతూ జాతీయ పార్టీ ఇచ్చిన సూచనల మేరకు ప్రతీ బూత్ లో 12 మందితో కమిటీ ని ఏర్పర్చే విదంగా ప్రణాళిక చేసుకోవాలని పేర్కొన్నారు. బిఎల్ఏ 2 ను తప్పకుండా నియమించాలని తెలిపారు. ఇప్పటికే కమిటీ నియామకమైనట్లయితే అట్టి కమిటీ ని పునఃపరిశీలన చేయాలని అధ్యక్షులతో పేర్కొన్నారు. ప్రతీ బూత్ లో 6 కార్యక్రమాలను తప్పకుండా నిర్వహించాలని తెలిపారు.ఈ నెల 20 నుండి 25 వరకు బూత్ నిర్మాన్ అభియాన్ ను పూర్తి చేయాలని కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,ఉప సర్పంచ్ అందె శేఖర్, బిజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మండల కార్యదర్శి పడాల శ్రీనివాస్,కోశాధికారి పిస్క క్రిష్ణకిషోర్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి,దళిత మోర్చా ఉపాధ్యక్షులు ఉప్పులేటి జీవన్,జంగ సునీల్ రెడ్డి, బూత్ అధ్యక్షులు రామిడి మహేందర్ రెడ్డి, సతీష్,కామెర వెంకటేష్, మహేష్,ప్రవీణ్, సుగుణాకర్, శ్రీనివాస్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండ పాటించాలి

## - అరైవ్ అలైవ్డ్ సేఫ్టీ అవగాహన కల్పించిన ఎస్సై వంశీకృష్ణ

**సూర్య గంగాధర**



ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తద్వారా ప్రమాదాలు నివరించవచ్చని గంగాధర ఎస్సై వంశీ కృష్ణ అన్నారు. గంగాధర గ్రామంలో రోడ్ సేఫ్టీపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమన్నీ నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు అధికంగా జరగడానికి ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడమేనని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత ఉందని అన్నారు.ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. ఇవి ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడే ముఖ్యమైన రక్షణ చర్యలని వివరించారు.మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తీవ్ర ప్రాణ నష్టం సంభవించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు.అధిక వేగంతో వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటించాలనివాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవిస్తూ వాహనాలు నడపడం ప్రతి పౌరుని కర్తవ్యమని అన్నారు.ఈ "అరైవ్ అలైమ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో ప్రజలు,యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృత్యుపాశంలా మారిన పోతిరెడ్డిపల్లి - హిమ్మత్ నగర్ రహదారి

## - అధికారుల నిర్లక్ష్యం - గుంతలమయమైన రోడ్లు - భయాందోళనలో ప్రయాణికులు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలో ఇసుక లారీల అక్రమ రవాణా సామాన్య ప్రజల పాలిట శాపంగా మారింది. మండలంలోని కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాల పరిధిలోని ఇసుక రీచ్ పాయింట్ల నుండి నిత్యం వందలాది లారీలు ప్రయాణిస్తుండటంతో స్థానిక రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ముఖ్యంగా పోతిరెడ్డిపల్లి – హిమ్మత్ నగర్ రహదారి గుంతలమయంగా మారి,



ప్రయాణికులు ఈ రోడ్డుపై వెళ్లాలంటేనే వెన్నులో వణుకు పుడుతోంది.

**- అధ్వాన్నంగా మారిన రహదారులు...**

ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రోడ్లు, ఇసుక లారీల అధిక లోడు కారణంగా కుంగిపోయాయి. పగలు, రాత్రి తేడా లేకుండా అతి వేగంగా వెళ్లే ఈ లారీల వల్ల సామాన్య వాహనదారులు కనీసం పక్క నుంచి వెళ్లేందుకు కూడా వీలులేని పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో ఈ రోడ్లపై ప్రయాణం ప్రాణాలతో చెలగాటమాడటమేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రజల ఆక్రోశం...**

"రోడ్లన్నీ గుంతలమయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయం భయంగా బతకాల్సి వస్తోంది.



అధికారులు మేల్కొని రోడ్డు పనులు చేపట్టే వరకు, ప్రాణ నష్టం జరగకముందే ఈ ఇసుక రీచ్‌లను వెంటనే నిలిపివేయాలి" అని గ్రామ ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని, అధిక లోడుతో వెళ్లే లారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# 'చైర్మన్ గిరిపై గురి' - 'ఆశలు ఆవిరి'

**సూర్య జమ్మికుంట**

ప్రతిష్టాత్మక జమ్మికుంట పట్టణ మున్సిపల్ చైర్మన్ పీఠంపై కన్నేసిన ప్రధాన పార్టీల నేతల ఆశలు ఆవిరి అయ్యాయి ఎక్కువ మంది ఊహించని విధంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ పదవి ఎస్సీ జనరల్ కు కేటాయించడంతో ఏడాదిగా ఆ పదవిపై కన్నేసి ఆశలు వ్యామోహం పెంచుకున్న ఓసి, బిసి రాజకీయ నేతల 5 ఏళ్ల భవిష్యత్తు అంధకారంగా మారింది ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల రాజకీయ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్న రాష్ట్ర జిల్లా పట్టణ నాయకులందరూ రిజర్వేషన్లు తమకు అనుకూలిస్తే చైర్మన్ పీఠంపై కూర్చోవడానికి అన్ని రకాలుగా సన్నద్ధం అయ్యారు. 2025 జనవరిలో జమ్మికుంట మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం పూర్తి కాగా అప్పటినుండి ప్రధాన పార్టీలలో అంతర్గతంగా ఎత్తుకు పైఎత్తులు వేసుకుంటున్న ప్రధాన నేతలకు ప్రభుత్వం నిర్ణయించిన రిజర్వేషన్ ఆశనీపాతంలా మారింది.

**- తాను, భార్య, తల్లి, చెల్లి...**

కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపికి చెందిన ఓసి,బిసి వర్గాలకు చెందిన ప్రధాన నాయకులు తమ సామాజిక వర్గానికి రిజర్వేషన్లు అనుకూలిస్తే ఎట్టి పరిస్థితుల్లోనైనా మున్సిపల్ చైర్మన్ పదవి చేపట్ట




డానికి గత ఏడాదిగా అన్ని రకాలుగా సిద్ధమవుతున్నారు. ఈ మేరకు పురుషులకు అనుకూలించకపోతే అవసరమైతే మహిళా కోటాలో తమ భార్యను తల్లిని లేదా చెల్లిని కూడా రంగంలోకి దించి చైర్మన్ పీఠంపై కూర్చోబెట్టడానికి సన్నద్ధమవుతున్నారు. రిజర్వేషన్ అనుకూలిస్తే తమ అర్హతలను నిరూపించుకొని పార్టీ అధిష్టానంని ఒప్పించి తమకే మున్సిపల్ చైర్మన్ పదవి ప్రకటింప చేసుకోవడానికి సమాయాత్తమవుతున్న నేతలకు ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ వారిని ఆకాశం నుండి నేలకు దింపింది.

**- ఏళ్లుగా చేస్తున్న సేవలకు ప్రతిఫలం ఏది ?**

2015 నుండి 2020 వరకు జమ్మికుంట మున్సిపాలిటీ ఎస్సీ జనరల్‌కు కేటాయించడంతో బిఆర్ఎస్ తరపున పోడేటి రామస్వామి మున్సిపల్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం జనరల్ కేటగిరిలో తక్కలపల్లి రాజేశ్వరరావు ఐదేళ్లు మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగారు. మున్సిపల్ చైర్మన్ పదవే లక్ష్యంగా పార్టీలలో కష్టపడి పని చేస్తూ అవకాశం కోసం ఎదురు చూస్తున్న అర్హులైన నాయకుల పరిస్థితి తారుమారైంది ప్రస్తుతం బీసీ లేదా జనరల్ మహిళ రిజర్వేషన్ వస్తుందని ఊహాగానాలు చేసిన వారందరి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలను నమ్ముకొని దశాబ్దాలుగా నమ్మకంగా పనిచేస్తున్న తమకు గుర్తింపు దక్కే వేళలో రిజర్వేషన్ తమ ఆశను నీరుగార్చిందని పార్టీకి తాము అందించిన సేవలకు ప్రతిఫలం దక్కదా అని పలు పార్టీల ప్రధాన నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేశారు మున్సిపల్ చైర్మన్‌గా జమ్మికుంట పట్టణ ప్రజలకు సేవలు అందించడానికి అన్ని అర్హతలు ఉన్నా తమను అదృష్టం వెక్కిరించిందని మరో ఐదేళ్లపాటు వేచి చూడక తప్పని పరిస్థితి ఏర్పడిందని ఉసూరుమంటున్నారు అయితే చైర్మన్ పదవి తమకు దక్కకున్నా కూడా పార్టీలోనే ఉంటూ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని పార్టీ అభ్యర్థిని మున్సిపల్ చైర్మన్‌గా గెలిపించడానికి అన్ని రకాలుగా సహకారం అందిస్తామని జమ్మికుంట పట్టణానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల చైర్మన్ ఆశావాహులు సూర్య న్యూస్‌తో తెలిపారు.

# కడుపునొప్పి బాధ తాళలేక యువకుడి ఆత్మహత్య

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తీగలగుట్టపల్లి గ్రామానికి చెందిన యువకుడు రోడ్డ వంశీ (29) ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. మల్లేశం కుమారుడైన వంశీ, ఎస్సీ మాల కులానికి చెందినవాడు. గత రెండు సంవత్సరాలుగా క్లోమం వ్యాధితో బాధపడుతూ తరచూ కడుపునొప్పితో ఇబ్బంది పడుతున్నాడు. పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నప్పటికీ ఉపశమనం లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైనట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది, గురువారం (16-01-2026) సాయంత్రం తన ఇంట్లోనే సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎంతసేపటికీ తలుపులు తీయకపోవడంతో కుటుంబ సభ్యులు తలుపులు బద్దలు కొట్టి చూడగా వంశీ ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తల్లి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థిని ఎంపిక

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఇనుముల రిషిక ఈ నెల 27 నుండి 31 వరకు రాంచీలో జరిగే జాతీయ స్థాయి హాకీ అండర్-17 విభాగంలో పోటీలకు ఎంపికైంది. ఇటీవల వనపర్తిలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్-17 బాలికల హాకీ పోటీలు జరగగా అందులో అత్యంత ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎస్జిఎఫ్ సెక్రటరీ రవి కుమార్ తెలిపారు. జాతీయ స్థాయి హాకీ పోటీలకు రిషిక ఎంపికైనందుకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... తమ పాఠశాలలో చదువుతో పాటు ఆటలలో కూడా ముందుండేలా ప్రోత్సహిస్తామని, దీనికి పాఠశాలలో ఒక ప్రణాళికతో ముందుకు వెళుతూ సరైన శిక్షణ అందిస్తామని తెలియజేస్తూ రిషిక ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడే మాఘ అమావాస్య జాతర

**సూర్య కోనరావుపేట**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన కోనరావుపేట మండలం మామిడిపల్లి శ్రీ సీతారామ స్వామి ఆలయంలో ఆదివారం జరిగే మాఘ అమావాస్య జాతరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం మంచి నీటి వసతి, టెంట్లు, అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు. వేములవాడ నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. మామిడిపల్లి మాఘ అమావాస్య జాతరకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరుకానున్నట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. అలాగే కోనరావుపేట మండలంలోని నాగారం శ్రీ కోదండ రామస్వామి ఆలయంతో పాటు, ధర్మారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాఘ అమావాస్య జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ, నాయకులు తెలిపారు.

# జాతీయ ఇన్‌స్పైర్ మనక్‌కు ఎంపికైన పారమిత విద్యార్థి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి అర్ర వికాస్ జాతీయస్థాయి ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికయ్యాడు. జనవరి 7 నుంచి 9 వరకు కామారెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో తన "బహుళ ప్రయోజన సౌరశక్తి అధ్యయన డెస్కు ఆవిష్కరణను ప్రదర్శించి ప్రతిభ చాటాడు. తెలంగాణ వ్యాప్తంగా 330 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ ప్రదర్శనలో వికాస్ ఎంపిక కావడం విశేషం. కరీంనగర్ జిల్లా నుంచి ఎంపికైన ఏకైక విద్యార్థిగా, రాష్ట్రం నుంచి ఎంపికైన 32 మందిలో ఒకడిగా నిలిచాడు. జాతీయ ప్రదర్శన సెప్టెంబర్ 2026లో న్యూఢిల్లీలో జరగనుంది. ఈ సందర్భంగా వికాస్‌ను అధికారులు మెరిట్ సర్టిఫికేట్‌తో సత్కరించారు. గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు మార్గదర్శకత్వంలో రూపొందించిన ఈ సౌరశక్తి డెస్క్ పర్యావరణ హితమైనదిగా, తక్కువ ఖర్చుతో బహుళ ఉపయోగాలకు అనుకూలమైందిగా ప్రశంసలు పొందింది. పారమిత విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థి, గైడ్ టీచర్‌లను అభినందించింది.

# దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ టోర్నమెంట్ ఎంపికలు

**సూర్య కరీంనగర్**




శాతవాహన విశ్వవిద్యాలయంలోని క్రీడా ప్రాంగణంలో దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ క్రీడ ఎంపికలు మొదలయ్యాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ అంతర్ విశ్వవిద్యాలయ పోటీలను విశ్వవిద్యాలయం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, క్రీడాకారులు తమ యొక్క శక్తి మేరకు శ్రమించి విశ్వవిద్యాలయానికి బహుమతులు తీసుకురావాలని, క్రీడాకారులు తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి, మౌలిక వసతులు మెరుగుపరుచుకోవడానికి కావలసినటువంటి నిధులను సమకూరుస్తామని ముఖ్యంగా ఆటగాళ్లు తమ శక్తి మేరకు ఆటను ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా.నజీముద్దీన్ మునవర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా.కృష్ణకుమార్, పిడి విజయ్ కుమార్, దినేష్, సురేష్, డా. అజయ్, డా. కిరణ్, కుతాడి శ్రీను, వివిధ కళాశాలల క్రికెట్ టీంలు పాల్గొన్నాయి.

# యువత సన్మార్గంలో ముందుకు వెళ్లాలి

## - అనుమల్ల చంద్రమౌళి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు

**సూర్య కొత్తపల్లి**



యువత సన్మార్గంలో ఎటువంటి చెడు అలవాట్లకు లోన్ కాకుండా ముందుకు వెళ్లి సమాజానికి ఆదర్శవంతంగా ఉండాలని కొత్తపల్లి మాజీ సర్పంచ్ సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి ప్రకటనలో తెలిపారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు అనుమల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

# నేటి నుండి శైశిర నవరాత్రోత్సవాలు

**సూర్య కరీంనగర్**



మాఘమాసంలో భాగంగా కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆదివారం నుండి శైశిర నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శనివారం ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగళ లక్ష్మన్ తెలిపారు. ఈ నవరాత్రోత్సవాలలో భాగంగా ఆదివారం అమావాస్య సందర్భంగా ఉదయం 6గంటలకు శ్రీ దుర్గాభవాని అమ్మవారికి ఫలపంచామృతాభిషేకం. మహా హారతి, ధ్వజారోహణ కార్యక్రమాలు ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ ఆద్వర్యంలో జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. రెండవరోజైన సోమవారం ఉదయం 8గంటలకు కలశ స్థాపన, విశేష పూజలు జరుగుతాయని, 22 గురువారం డుండీ చతుర్థి పురస్కారించుకుని ఉదయం 11 గంటలకు లక్ష్మి గణపతి స్వామి వారలకు విశేషా అభిషేకం, విశేష అలంకరణ, హారతులు. పూజలు జరుగుతాయని ఆయన తెలిపారు. 23 శుక్రవారం వసంత పంచమి సందర్భంగా అమ్మవారికి సరస్వతి అలంకరణ, ప్రత్యేక పూజలు జరుగుతాయని,25 ఆదివారం రథసప్తమి పురస్కారించుకుని విశేష పూజలు, 27 మంగళవారం ఉదయం చండీ హెూమం, మహా పూర్ణాహుతి, విశేష హారతి, పూజలు జరుగుతాయని భక్తులు ఈ ఉత్సావాలల్లో పాల్గోని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# అక్కా బాగున్నారా...వదినా బోంచేశారా...అన్నా టైం ఇవ్వండి...!

## - పురపాలికల్లో మొదలైన ఆప్యాయ పలకరింపులు
## - వార్డుల రిజర్వేషన్లు ఖరారుతో ఓటర్ల వద్దకు ఆశావహుల పరుగులు
## - పట్టణాల్లో ఎన్నికల సందడి షురూ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పట్టణాల్లో మున్సిపల్ ఎన్నికల సందడి జోరందుకుంది. అక్కా బాగున్నారా..వదినా బోంచేశారా.. అన్నా టైం ఇవ్వండి.. అంటూ ఆప్యాయ పలకరింపులు మొదలయ్యాయి. వార్డుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆశావహులు ఓటర్ల వద్దకు పరుగులు పెడుతున్నారు. మాకే మద్దతు తెలుపుతామని మాటివ్వాలని వార్డుల్లో ముఖ్యులను ప్రసన్నం చేసుకుంటున్నారు. వార్డులో ఓట్లు కలిగి ఉండి ఇతర వార్డుల్లో నివసిస్తున్న వారి గురించి ఆరా తీసి వారి వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతున్నారు. మరోవైపు వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రస్తావిస్తూ వాటిని పరిష్కరించడంతో పాటు వార్డు అభివృద్ధికి చేపట్టనున్న కార్యచరణను మేనిఫెస్టో రూపంలో తయారు చేసుకోవడంలో ఆశావహులు తలమునకలయ్యారు. వార్డుల వారీగా ఓటర్ లిస్టులను తయారు చేసుకుని ఓటర్లను పేరుపేరునా పలకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో పట్టణ పురపాలికల్లో మున్సిపల్ ఎన్నికల సందడి నెలకొంది. జిల్లాలోని జగిత్యాల నియోజకవర్గంలో జగిత్యాల, రాయికల్ మున్సిపాలిటీలు, ధర్మపురి నియోజకవర్గంలో ధర్మపురి మున్సిపాలిటీ, కోరుట్ల నియోజకవర్గంలో కోరుట్ల, మెట్పల్లి మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇందులో జగిత్యాల పట్టణంలో 50 వార్డులు ఉండగా ఛైర్మన్ స్థానం బీసి మహిళకు కేటాయించారు. కోరుట్లలో 33 వార్డులు ఉండగా ఛైర్మన్ స్థానం జనరల్ మహిళకు, మెట్పల్లిలో 26 వార్డులు ఉండగా ఛైర్మన్ స్థానం జనరల్ కు, రాయికల్ పట్టణంలో 12 వార్డులు ఉండగా ఛైర్మన్ స్థానం జనరల్ కు కేటాయించారు. మంత్రి అడ్లూరి ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురి మున్సిపాలిటీలో 15 వార్డులు ఉండగా ఛైర్మన్ స్థానం జనరల్ మహిళ కు కేటాయించారు. వార్డుల రిజర్వేషన్లు కూడా అధికారులు ఖరారు చేయగా ఆయా మున్సిపల్ వార్డుల్లో ఆశావహులు ఓటర్లను మచ్చిక చేసుకోవడం కోసం ప్రయత్నాలు మొదలు పట్టారు. తెల్లవారుజాము నుండి వార్డుల్లో తిరుగుతూ కనిపించిన ఓటర్లందరిని ఆప్యాయ పలకరింపులతో ఆకట్టుకుంటున్నారు. ఛైర్మన్ స్థానాలను ఆశిస్తున్న వారు వార్డుల్లో ఓటర్లతో పాటు మంత్రి, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ నాయకులను సంప్రదించి వారి ఆశీస్సుల కోసం వేచి చూస్తున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఎన్నికల సందడి నెలకొంది.

# అభివృద్ధి సంక్షేమంపై బీజేపీ, బిఆర్ఎస్ చర్చకు సిద్ధమా?

## - బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవినీతికి కేరాఫ్ అడ్రస్
## - గంగుల, బండి కరీంనగర్‌కు చేసింది తక్కువ... ప్రచారం ఎక్కువ...
## - రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కనపడటం లేదా
## - సవాల్ విసిరి... ఘాటుగా విమర్శించిన సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో బిజేపీ బీఆర్ఎస్‌లు చేసిన అభివృద్ధి తక్కువ ప్రచార ఆర్భాటం ప్రజా ధనం దుర్వినియోగం ఎక్కువ అని, ఆ రెండు పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని సుడా ఛైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ లో బిజేపీ, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఆయన సవాల్ విసిరారు. ప్రజా కోర్టులో కరీంనగర్ కు ఎవరేం చేశారో చర్చించే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, మాజీ మంత్రి, స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌లు కరీంనగర్ కు పదేళ్లలో ఏం చేశారో చెప్పాలని సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కు సోషల్ మీడియాలో పబ్లిసిటీ, మీడియాలో బ్రేకింగుల కోసం సంచలన వ్యాఖ్యలు తప్ప ఏమీ చేతకావడం లేదని అన్నారు. కరీంనగర్ లో ఎంపీగా రెండు సార్లు గెలిచి కేంద్రమంత్రి గా ఉండి ఏం చేశారో చెప్పాలని అన్నారు. కేంద్రంలో బిజేపీ అధికారంలో ఉందని, అదనంగా కరీంనగర్ కు తెచ్చింది, ఇచ్చింది ఏంటో చెప్పాలని అన్నారు. మోదీ మెచ్చుకున్నంత మాత్రాన కరీంనగర్ కు ఏం తెచ్చారని ప్రశ్నించారు. కేంద్రం నుంచి ఒక్క ప్రాజెక్టు, యువత కోసం ఉపాధి కల్పించే విషయంలో బండి సంజయ్ విఫలం అయ్యారని అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులన్నీ నాసీ రకంగా, పద్ధతి, ప్లాన్ లేకుండా చేశారని, ఐదు



లక్షల జనాభాకు సరిపడా రోడ్లే లేవని, పెద్దరోడ్లను కుదించారని అన్నారు. పదేళ్లలో బిజేపీ, బీఆర్ఎస్ లు ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయలేదని అన్నారు.కరీంనగర్ సుందరీకరణ పేరుతో ఉన్నదానికంటే పెంచి జంక్షన్లకు కోట్ల రూపాలు ఖర్చు పెట్టి ప్రజాధనం దుర్వినియోగం చేశారని అన్నారు. మున్సిపల్ లో 20 కోట్ల సాధారణ నిధులు, సుడా ద్వారా 20 కోట్లతో అంతర్గత రోడ్లు డ్రైనేజీలు నిర్మించామని తెలిపారు. డ్రైనేజీలకు, రోడ్ల పునరుద్ధరణకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంటే.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు. పదేళ్లలో కరీంనగర్ లో ఒక్క వర్షానికే రోడ్లు మునిగాయని, ప్రధాన రహదారులన్నీ బ్లాక్ అయ్యాయని అన్నారు. వర్షం నీళ్లు నిలిచే డేంజర్ స్పాట్ల దగ్గర పది కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ వర్క్ షాప్, టూటౌన్ పోలీస్ స్టేషన్, రాంనగర్ బస్ స్టాప్ వద్ద నీళ్లు నిలవకుండా కల్వర్టుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.బీఆర్ఎస్ హయాంలో చేసిన అవినీతికి అడ్డుకట్ట వేశామని, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం లేదని అన్నారు.నగర బ్యూటిఫికేషన్ విషయంలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బ్యూటిఫికేషన్ లో కరీంనగర్ నంబర్ వన్ ఉండేలా చేస్తామన్నారు. కొత్తగా ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇలా కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తుంటే.. రూపాయి కూడా పెట్టలేదంటారా? మీలాగా పబ్లిసిటీ పిచ్చిలో మేం పడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అభివృద్ధి చేసుకుంటూ పోతున్నాం.. ప్రజలకు జవాబు దారితనంగా ఉంటామన్నారు. బీఆర్ఎస్ కథ ముగిసిందని, మాటలతో నడిపించే బీజేపీ కథ కూడా ముగుస్తుందని అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని తెలిపారు.

**- ప్రజల్లోకి సంక్షేమ పథకాలు**
**- కార్పోరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్**

గత రెండేళ్లుగా ప్రభుత్వం అమలు పరస్తున్న రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు లాంటి సంక్షేమ పథకాలను పొందుతున్న లబ్ధి దారుల వద్దకు వెళ్లి మద్దతు కోరుతామని రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఓటు అడుగుతామని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ కర్ర రాజశేఖర్,ఎండి తాజ్,పిట్టల రవీందర్,కుర్ర పోచయ్య,మాసూమ్ ఖాన్,కిరణ్ రెడ్డి,ముల్కల యోన, బషీర్, భారీ,ఖలీల్, సుదర్శన్,తోట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో పోటెత్తిన భక్తులు

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్య క్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ పరకరాలన్నీ శనివారం భక్తులతో రద్దీగా మారాయి తెల్లవారుజాము నుంచి భక్తులు కూల్ లైన్ లో గంటలు తరబడి వేసుండి అనంతరం స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు ఈనెల 28 నుంచి సమ్మక్క సారక్క జాతర ఉత్సవాలు ఉండడంతో ఆనవాయితీగా వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకొని అనంతరం కొండగట్టు స్వామి వారిని దర్శించుకుంటామని భక్తులు తెలిపారు భారీగా వాహనాలు రావడంతో వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామడం కావడంతో ఎస్సై నరేష్ కుమార్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ టాపిక్‌ని క్లియర్ చేశారు.



# హుజురాబాద్ మున్సిపల్ ఎస్సీ మహిళకు కేటాయింపు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాన్ని ఎన్నికల సంఘం ఎస్సీ మహిళకు కేటాయించింది. హుజురాబాద్ మున్సిపాలిటీలో ఉన్న 30 వార్డుల రిజర్వేషన్ల వివరాల ప్రకారం...ఎస్సీ వర్గానికి ఆరు వార్డులు కేటాయించగా అందులో 6,7,9 వార్డులు ఎస్సీ జనరల్, 5,10,30 వార్డులు ఎస్సీ మహిళకు కేటాయించారు. బిసి వర్గానికి 8 వార్డుల కేటాయించగా అందులో 11,14,21,28 వార్డులు బిసి జనరల్‌కు, బిసి మహిళకు 2,22, 25,27 వార్డులు కేటాయించారు. ఎస్టీ జనరల్‌కు 15వ వార్డును కేటాయించారు.జనరల్‌కు 15 వార్డులు కేటాయించగా అందులో జనరల్‌కు 3,12, 17,19,24,26,29 వార్డులు, జనరల్ మహిళలకు 1,4,8,13,16,18, 20,23 వార్డులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# అవినీతి కవలలు బీజేపీ-బీఆర్ఎస్

**- కరీంనగర్ అభివృద్ధికి కాంగ్రెస్‌కే అవకాశం ఇవ్వాలి**
**- డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య కరీంనగర్**



బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి అవి నీతి కవలలుగా మారి ప్రజల కష్టార్జితాన్ని దోచుకున్నాయని, రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 90 శాతానికి తగ్గకుండా మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోబోతుందని డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పష్టం చేశారు.శనివారం కరీంనగర్ ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో బీజేపీ-బీఆర్ఎస్ పాలనలో నగరమంతా పర్సంటేజీ కల్చర్ రాజ్యమేలిందని, స్మార్ట్ సిటీ పనుల నుంచి మున్సిపల్ అభివృద్ధి వరకు అన్నిచోట్ల అవినీతి చోటు చేసుకుందని విమర్శించారు. బీఆర్ఎస్‌లో అవినీతికి పాల్పడిన నేతలు ఇప్పుడు బీజేపీలో చేరుతున్నారని, అవినీతి రూపం మారుతున్నా విధానం మారడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలతో ప్రజల విశ్వాసం గెలుచుకుందని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారని గుర్తు చేశారు.కరీంనగర్ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే ఈసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని, బీజేపీ లేదా బీఆర్ఎస్‌కు ఓటు వేయడం అంటే అవినీతికి మళ్లీ పట్టం కట్టడమేనని ఆయన హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు రిజర్వేషన్ లు ఖరారు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల రిజర్వేషన్‌ల కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వ హించారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అను గుణంగా రిజర్వేషన్ ల కార్యక్రమం నిర్వహించారు. దీనిప్రకారం కౌన్సిలర్ పదవులకు రిజర్వేషన్లు ఎస్టీ, ఎస్సీ,బీసీ మరియు జనరల్ కేటగిరీల వారిగా ఖరారు చేశారు.తదనంతరం మహిళలకు కేటాయించిన రిజర్వేషన్లను డ్రా పద్దతి ద్వారా ఖరారు చేశారు. ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీల ప్రతి నిధులు సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేం దుకు అందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలకు అనుగుణంగా మున్సిపాలిటీల రిజర్వేషన్‌లు ఖరారు చేశామని మహిళా రిజర్వేషన్‌లు డ్రా పద్దతి ద్వారా ఖరారు చేశామని తెలిపారు. ఈ రిజర్వేషన్ ల కార్యక్రమం పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా సాగేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు. రిజర్వేషన్ ల వివరాలను అధికారికంగా నమోదు చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, మున్సిపల్ కమిషనర్లు,ప్రత్యేక అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్ష మేరకు జిల్లా ఏర్పాటు చేయండి

## - హుజురాబాద్ జిల్లా సాధనకు కదం తొక్కిన అఖిలపక్షం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష మేరకు హుజురాబాద్ కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు శనివారం కదం తొక్కారు. హుజురాబాద్ జిల్లా సాధన సమితి జేఏసి ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అఖిలపక్ష ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ కేంద్రంగా జిల్లా సాధన కోసం ఈ ప్రాంత ప్రజలు 2011 నుండి ప్రభుత్వాన్ని, అధికారులను, నాయకులను కోరుతున్నారని అన్నారు. 14 మండలాలతో కూడిన హుజురాబాద్ జిల్లా ను ఏర్పాటు చేయాలని గతంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ కమిటీకి దరఖాస్తు చేశారని అన్నారు. గత ప్రభుత్వం జిల్లాల ఏర్పాటు సమయంలో అనేక ఉద్యమాలు ఈ ప్రాంత ప్రజలు నిర్వహించారని అన్నారు. హుజురాబాద్ ప్రాంతానికి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో ఒక ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. హుజురాబాద్ జిల్లాను పివి పేరుతో ఏర్పాటు చేయాలని అనేక సార్లు వివిధ వేదికల వద్ద డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ఇటీవల రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాసనసభలో జిల్లాలను శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు ప్రకటించారని, దానికి అనుగుణంగా ప్రజల ఆకాంక్షకు మేరకు హుజురాబాద్ ను జిల్లాగా చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సైతం హుజురాబాద్ ను జిల్లా చేస్తామని పెట్టారని, జమ్మికుంట ఎన్నికల బహిరంగ సభలో అప్పటి పిసిసి అధ్యక్షులు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. హుజురాబాద్ ను జిల్లాగా ప్రకటించడం వల్ల ఈ ప్రాంతంలోని 14 మండలాలు ప్రయోజనం పొందుతాయని అన్నారు. హుజురాబాద్ జిల్లా ఏర్పాటు కోసం అన్ని రాజకీయ పార్టీలు, ఈ ప్రాంత మేధావులు, నిరుద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారస్తులు ఐక్యంగా జేఏసీగా ఏర్పడి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షను గుర్తెరిగి జిల్లా ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని కోరారు.

**- దీక్షను విరమింపజేసిన ప్రణవ్ బాబు**

హుజురాబాద్ జిల్లా సాధన కోసం అఖిలపక్ష ఆధ్వర్యంలో చేస్తున్న నిరాహార దీక్షను శనివారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సందర్శించి వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయాలకతీతంగా హుజురాబాద్ జిల్లా సాధన కోసం జేఏసి ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, జిల్లా ఏర్పాటు చేయడమే కాకుండా దీనికి పివి పేరు పెట్టడానికి సహకరిస్తానని ఆయన అన్నారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసి కన్వీనర్ భీమోజు సదానందం, ముక్కెర రాజు, బండ శ్రీనివాస్, పొడిశెట్టి వెంకట్రాజశీ, పి. ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం లతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం

## - రాష్ట్ర రహదారిపై రవాణా శాఖ స్పెషల్ డ్రైవ్

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు తక్కువగా జరిగే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం హుజురాబాద్ పట్టణంలోని వరంగల్ - కరీంనగర్ రాష్ట్ర రహదారి పై వాహనాల తనిఖీలను ఎంవిఐ కంచి వేణు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన వాహనాల ధ్రువపత్రాలను ఫిట్ నెస్ కలిగి ఉందా లేదా అని విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి భద్రత నియమాలు పాటించాలని అన్నారు. వాహనదారులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, వాహనాల నడిపే ప్రతి ఒక్కరూ అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి మద్యం సేవించకుండా రహదారి భద్రతా నియమాలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. వాహన సామర్థ్యం తప్పనిసరి అంటే వాహనానికి ఉండాల్సిన ఫిట్‌నెస్, పనితీరు, భద్రత, చట్టబద్ధమైన అవసరాలు తీర్చడం తప్పనిసరి అని అన్నారు. వాహన నైపుణ్యాలు (డ్రైవింగ్), రోడ్డు నిబంధనల పాటించడం, వాహన నిర్వహణ ముఖ్యమైనవని, పాత వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికేషన్, ఓవర్‌లోడ్ చేయకపోవడం వంటివి తప్పనిసరి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన జంగంరెడ్డి పల్లే జాతర మహోత్సవం.

**సూర్య, ఇల్లంతకుంట.**



ఇల్లంతకుంట మండలం జంగంరెడ్డి పల్లే గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామీ జాతర మహోత్సవం రెండు రోజుల పాటు ఘనంగా కొనసాగి శనివారంతో ముగిసింది. శుక్రవారం సాయంత్రం రైతులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల,కేశన్నపల్లె గ్రామానికి చెందిన వారు మేకపోతుల బండితో ఆలయం చుట్టు ప్రదక్షణ చేసి మొక్కలు చెల్లించుకున్నారు. అదేరోజు రాత్రి ఆలయంలో రాధకృష్ణ భజనలతో భక్తులకు కాలక్షేపం, శనివారం ఉదయంనే రథమహోత్సవం నిర్వహించారు. జాతరకు మండలం నుండే కాకుండా నలు మూలల మండలాలనుండి, ఇతర జిల్లాలనుండీ, ప్రత్యేకంగా మహారాష్ట్ర నుండీ భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నీ విధాలా సౌకర్యాలు కల్పించడం తోపాటు, వైద్య శిభిరాన్ని అందుబాటులో పెట్టారు. మానకొండూరు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే లు, జడ్పి మాజీ వైస్ చైర్మన్, లు వేర్వేరు సమాయాల్లో రథోత్సవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**- జాతర మహోత్సవానికి జిల్లా ఎస్పీ.**

మండలంలోని జంగంరెడ్డిపల్లే లోని శ్రీ రామలింగేశ్వరస్వామీ జాతర మహోత్సవానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే జాతర బందోబస్తులో భాగంగా సందర్శించారు. తొలి సారిగా ఎస్పీ రాగ స్థానిక సర్పంచ్ సునీత తిరుపతి, ఆలయ కమిటీ లు కలిసి శాలువ కప్పి సన్మానం చేశారు. సిరిసిల్ల డి ఎస్పీ నాగేంద్రచారి వున్నారు. రూరల్ సిఐ మొగిలి ఆధ్వర్యంలో ఎస్సై సిరిసిల్ల అశోక్, ఏ ఎస్సై, హేడ్ కానిస్టేబుళ్ళు ఎలాంటి అవంచానీయ సంఘటనలకు తావివ్వకుండా గట్టి భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. భక్తులకు, అధికారులకు,ప్రజాప్రతినిధులకు ఆలయకమిటి కృతజ్ఞతలు తెలిపింది.

# శంకరపట్నం మండలంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటన

## - జాతర పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, శంకరపట్నం**



మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ శని వారం శంకరపట్నం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని కొత్తగట్టు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ మత్స్యగిరింద్ర స్వామి దేవస్థానం వార్షిక జాతర పోస్టర్‌ను మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాతర ఏర్పాట్లను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఆలయ కమిటీకి సూచించారు.

**- బాధిత కుటుంబాలకు పరామర్శ...**



జాతర కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి పలువురు పార్టీ నాయకుల కుటుంబాలను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ బండారి తిరుపతి కుటుంబాన్ని,అదే విధంగా తాడికల్ గ్రామంలో పార్టీ నాయకులు రాణవేణి గణేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, తాము అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయాభివృద్ధి కృషి చేస్తా.

## మానకొండూరు ఎమ్మెల్యే. కవ్వంపల్లి సత్యనారాయణ.

**సూర్య. ఇల్లంతకుంట**



మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం శ్రీరామలింగేశ్వరస్వామీ జాతరలో భాగంగా నిర్వహించిన రథోత్సవంలో ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ మాజీ విఫ్ ఆరెపల్లే మోహన్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు, ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య,పార్టీ నాయకులు పసుల వెంకటి, ఒగ్గు రమేశ్, మంజుల- రమేశ్, రాజు, బాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజు గౌడ్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి రోల్ మోడల్ జగపతిరావు

## - కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు


**సూర్య కరీంనగర్**



కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా పట్టం కట్టితే కరీంనగర్ పట్టణాన్ని తెలంగాణలోనే అత్యద్భుతంగా అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు అన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు నగరాన్ని భ్రష్టు పట్టించి అవినీతిలో గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించారని ఆయన మండిపడ్డారు. శనివారం సాయంత్రం కొత్తపెల్లిలోని వెలిచాల ప్రజాభవన్‌లో వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేకుర్తికి చెందిన అస్తపురం మారుతి ఆధ్వర్యంలో 200 మంది, 12వ డివిజన్‌కు చెందిన తెల్ల రమేష్ ఆధ్వర్యంలో మరో 50 మంది పార్టీలో చేరగా, వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ, కరీంనగర్ అభివృద్ధిలో తన తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావు రోల్ మోడల్‌గా నిలిచారని, ఆయన చేసిన అభివృద్ధిని ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. బీజేపీ-బీఆర్ఎస్ మధ్య లోపాయికార ఒప్పందాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, ఈసారి రెండు పార్టీలకు గట్టి బుద్ధి చెప్పి కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న చేరికలతో వెలిచాల ప్రజాభవన్ కళకళలాడుతూ, కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొందని పేర్కొన్నారు.

# గ్రామానికి అనుసంధానంగా రోడ్లు నిర్మాణం చేపట్టాలని మంత్రికి వినతి


**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం మైతాపూర్ - పోరుమల్ల, మైతాపూర్ - జోగన్ పల్లి గ్రామాలను కలిపే తారు రోడ్డుకు నిధుల మంజూరు చేయాలనీ కోరుతూ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి గ్రామ నాయకులు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి ఇట్టి రోడ్లు నిర్మించడం వల్ల ప్రజలకు రవాణా కష్టాలు తీరుతాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, తలారి రాజేష్,ఉప సర్పంచ్ ప్రణయ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ,స్వామి రెడ్డి,గంగమల్లయ్య, గ్రామ వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు గృహ జ్యోతి పథకం పత్రాలు అందజేత

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహ జ్యోతి పథకం అర్హులైన లబ్ధిదారులకు శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అరుణ్, ఉప సర్పంచ్ నరేష్, వార్డ్ మెంబర్లతో కలిసి గృహ జ్యోతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్‌మల్లేశం,వార్డ్ మెంబర్లు, ఏఎంసీ వైస్‌చైర్మన్ లక్ష్మణ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి

## - పార్టీ క్యాడర్‌కు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు

**సూర్య, తిమ్మాపూర్**

కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే, పీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు నిచ్చారు.శనివారం ఎల్ఎండీ కాలనీలోని అరుంధతీ ఫంక్షన్ హాల్ లో 8వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ అధ్యక్షతన జరిగిన ఆ డివిజన్ పరిధిలోని అల్గునూర్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో 8వ డివిజన్ రిజర్వేషన్ ఎలా ఉన్నప్పటికీ ఎన్నికలకు అందరూ సన్నద్ధంగా



ఉండాలన్నారు. పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థి విజయం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని,అభ్యర్థి గెలుపే మనందరి లక్ష్యం కావాలన్నారు.ప్రతి గ్రామంలో చిన్న చిన్న సమస్యలు, అభిప్రాయ బేధాలు ఉంటడం సహజమేనని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల వేళ వాటన్నింటిని పక్కన పెట్టి పార్టీ గెలుపు కోసం మనమంతా ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,మానకొండూర్ మండల పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,శ్రీగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, కంది లక్ష్మీనారాయణ రెడ్డి, రహమతుల్లాఖాన్, మామిడి అనిల్ కుమార్, అట్ల అనిల్, మామిడి నరేందర్ రెడ్డి, కాల్వ మల్లేశం, కంది అశోక్ రెడ్డి, ఐతం మహేశ్, సింగం శ్రీనివాస్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, బుర్ర కనకయ్య, జాప ప్రశాంత్ రెడ్డి, చిందం కిష్టయ్య, దాసం నాగేందర్, సిరిసిల్ల బాలయ్య, కాత కొమురయ్య, ముంజ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల ప్రకటనతో తారుమారైన అంచనాలు

**సూర్య, హుజురాబాద్**

ఎన్నికల సంఘం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ పదవి ఎస్సీ మహిళకు కేటాయిస్తూ ప్రకటించడంతో ఇంత కాలం చైర్మన్ పదవిపై ఆశ పడ్డ పలువురి అంచనాలు తారుమారు అయ్యాయి. హుజురాబాద్ మున్సిపాలిటీ గతంలో బిసి జనరల్, జనరల్ మహిళకు కేటాయించారు. ఈసారి బిసి జనరల్ లేక జనరల్‌కు కేటాయిస్తారని చాలా మంది అంచనాలు వేసుకున్నారు. వారి అంచనాలకు తగ్గట్టుగానే చైర్మన్ పదవి ఆశిస్తున్న పలువురు పెద్ద నాయకులు ఎలాగైనా తాము చైర్మన్ పదవి పొందాలని ఉద్దేశంతో తమ వర్గానికి చెందిన వ్యక్తులను కౌన్సిలర్లుగా గెలిపించుకోవాలని ప్రణాళికను సిద్ధం చేశారు. చైర్మన్ జనరల్ అయితే ఒకరకంగా బిసి జనరల్




అయితే ఒకరకంగా అంటూ అధికార పార్టీ కాంగ్రెస్ కు చెందిన కొంత మంది నాయకులు, ప్రతిపక్ష పార్టీ ఆయన బిఆర్ఎస్ నాయకులు కొంత మంది, బిజెపికి చెందిన ఒక నాయకుడు ప్రయత్నాలు చేశారు. కాగా అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఎన్నికల సంఘం హుజురాబాద్ చైర్ పర్సన్ పదవి ఎస్సీ మహిళకు కేటాయించారు. చైర్మన్ పదవే కాకుండా వార్డు రిజర్వేషన్లు సైతం చాలా మార్పులు జరగడంతో ఇంతకాలం తాము తప్పనిసరిగా గెలుస్తామని భావిస్తున్న పలువురి మాజీ కౌన్సిలర్ల వార్డులు రిజర్వేషన్లు మార్పుతో తలకిందులు అయ్యాయి. గెలుపు గుర్రాలుగా భావించిన చాలా మంది నాయకుల వార్డులు ఎస్సీకి కేటాయించడంతో వారి గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టు అయింది. మరొక వార్డు ఎస్టీకి కేటాయించడంతో ఆ వార్డులో పోటీ చేయాలనుకున్న వివిధ పార్టీల నాయకుల ఆశలు అడియాశలు అయ్యాయి. బిసి జనరల్ చైర్మన్ పదవి అయితే తాను గెలుస్తూ మిగతా కౌన్సిలర్లు గెలవడానికి అన్ని రకాలుగా అండగా ఉంటాడని ప్రచారం జరిగిన నాయకులకు ఆశా భంగమై అయింది. ఏది ఏమైనా కొంత మంది వ్యక్తుల ఆశలు రిజర్వేషన్లు మార్పుతో అడియాశలు అయ్యాయని చెప్పవచ్చు.

# అధికార పార్టీకి అండగా నిలవండి

## - కేకే మహేందర్ రెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**



వర్షాలతో ముంపుకు గురయ్యే వార్డులకు శాశ్వత పరిష్కారం కోసం డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం 18 కోట్ల 70 లక్షల నిధులు విడుదల చేసినట్లు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలుగా అభివృద్ధి పేరిట అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఇక్కడ ఎలాంటి అభివృద్ధి చేయకుండా చేసినట్లు ప్రజలను మోసం చేసిందని అన్నారు.చిన్నపాటి వర్షం పడితే సిరిసిల్ల పాత బస్టాండ్ మొదలుకొని శాంతినగర్,శ్రీనగర్ కాలనీ జలమయమై నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని తానే స్వయంగా వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు.అలాంటి ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం కోసం కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు.డ్రైనేజీ నిర్మాణంతో పాటు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.కొత్త బస్టాండ్ నుండి అంబ భవాని దేవాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణం,రగుడు మల్లన్న దేవాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు మహేందర్ రెడ్డి తెలిపారు.టెండర్లు పూర్తవుతుందని రానున్న రోజుల్లో పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పారదర్శకంగా ప్రజలకు ఉపయోగపడే పనులు మాత్రమే కాంగ్రెస్ పార్టీ చేపడుతుందని కేకే తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాముని వనిత,చేనేత సెల్ అధ్యక్షుడు గోనె ఎల్లప్ప, అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్,కుడికెల రవి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సంక్షేమం... కాంగ్రెస్ సంక్షోభం

**సూర్య సిరిసిల్ల టౌన్**

పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమాన్ని చూడండి?..రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన సంక్షోభాన్ని గమనించండని సిరిసిల్ల నేత పరిశ్రమ వర్గాలకు భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి,రాష్ట్ర కార్యదర్శి గూడూరు ప్రవీణ్ లు సూచించారు. సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి వస్త్ర పరిశ్రమ కుదేలై రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇక్కడి కార్మికులను ఆదుకునే దిశగా బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగిందని గుర్తు చేశారు. కార్మికులకు మెరుగైన వేతనాలతో పాటు అదనంగా వేతనం వచ్చే విధంగా 10% యారన్ సబ్సిడీని అందించిందని అన్నారు.రెండు సంవత్సరాలుగా సబ్సిడీ రాక కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సంక్రాంతి వరకు బ్యాలెన్స్ సబ్సిడీ విడుదల చేయాలని డిమాండ్ చేసినప్పటికీ ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదన్నారు. ప్రతి కార్మికుని ఓనర్ ను చేసే క్రమంలో కేసీఆర్ ప్రభుత్వం వర్కర్ టు ఓనర్ పథకం ద్వారా పవర్లూమ్ షెడ్లను నిర్మించి పంపిణీకి సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత షెడ్లన్నిటిని ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారని అన్నారు. కార్మికుల సంక్షేమం దృష్ట్యా వర్కర్ టు ఓనర్ పథకం వెంటనే కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ సమక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ దారుణం లక్ష్మీనారాయణ,బొల్లి రామ్మోహన్, మ్యాన రవి,ఎండి సత్తార్,వెంగళ శ్రీనివాస్,అడ్డగట్ల మురళి, అబ్బని హరీష్,అడిచర్ల సాయికృష్ణ, రిక్కుమల్ల సంపత్,దార్ల సందీప్, గుండ్లపల్లి పూర్ణచందర్,పోరంల రమేష్,గుజ్జె దత్తాత్రి పాల్గొన్నారు.




# ముగిసిన సంక్రాంతి క్రీడా సంబరాలు

## - క్రీడాకారులకు బహుమతులు

**సూర్య కోనరావుపేట**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో సర్పంచ్ బాలాజీ పాలకవర్గం ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. మూడు రోజుల పాటు సాగిన ఈ పోటీలు యువకులు క్రీడాకారులు పాల్గొని తమ క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు.విజేతలుగా నిలిచిన జట్లకు జ్ఞాపికాలతో పాటు నగదు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ... యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. క్రీడల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంగళి వెంకన్న,వార్డ్ సభ్యులు నక్క పర్శరాములు,మాజీ వైస్ ఎంపిపి గంగుల ఎల్లయ్యయాదవ్,స్పాన్సర్లు పొన్నం రాము గౌడ్, రఘు,హరీష్,సురేష్,మాజీ బిజెపి అధ్యక్షుడు అసరి దేవరాజు యాదవ్, నాయకులు అన్నవేని దిలీప్,తిరుపతి,సత్తయ్య గౌడ్,అన్నవేని సురేష్,గుర్రం భాస్కర్ గౌడ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలునిపై ఫోక్సో కేసు నమోదు

**సూర్య చందుర్తి**

ఇంస్టాగ్రామ్ ద్వారా మైనర్ బాలికకి అసభ్యకరమైన మెసేజ్‌లు చేస్తూ, ప్రేమిస్తున్నానంటూ వేధిస్తున్న మైనర్ బాలుడుపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్.ఐ.జె. రమేష్ తెలిపారు.ఎస్సై తెలిపిన కథనం ప్రకారం మైనర్ బాలుడు తన ఇంస్టాగ్రామ్ ఐడి నుండి మైనర్ బాలిక ఇంస్టాగ్రామ్ ఐడికి అసభ్యకరమైన సందేశాలు పంపిస్తూ తనను ప్రేమించాలని లేదంటే మీ తల్లిదండ్రులకు నీ గురించి అసభ్యకరంగా చెప్తానంటూ బెదిరిస్తున్నడని మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన సందేశాలు పంపిస్తూ అమ్మాయిలను వేధించినట్లు ఫిర్యాదు అందినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

# సర్పంచ్ చొరవతో చిరకాల స్వప్నం సాకారం


**సూర్య వెల్గటూర్**



వెల్గటూర్ మండలం రాజక్కపల్లి గ్రామ సర్పంచ్ దోరిశెట్టి మల్లేష్ చొరవతో గ్రామంలోని ఎస్సికాలని వాసుల చిరకాల స్వప్నం నెరవేరింది.గత కొన్ని సంవత్సరాల గా కాలనిలో విద్యుత్ అధిక లోడ్ సమస్య కారణంగా కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం కు వివరించారు.వెంటనే స్పందించిన సర్పంచ్ విద్యుత్తు అధికారులతో మాట్లాడి 25 కేవీ డిటిఆర్ శనివారం వేహించారు. గ్రామ సర్పంచ్ చొరవతో సమస్య నీరవేరింది. ఈ సందర్భంగా ఎస్సి కాలనీ వాసులు గ్రామ సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం,ఏఈ శ్రీనివాస్‌కు శాలువాలతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం,ఏఈ శ్రీనివాస్, లైన్ మెన్ చరణ్,జెఎల్ఎం అజయ్, ఉప సర్పంచ్ మర్రి పోచయ్య,బి తిరుపతి, కె.రమేష్, ఆర్.మల్లేష్,కె.జితేందర్, పి.తిరుపతి, టి.నాగరాజు,ఎం.మహేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో అన్ని జాతీయ సంఘాలను సమానంగా చూడాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో అన్ని జాతీయ సంఘాలను సమానంగా చూడాలని హెచ్ఎంఎస్ ఫిట్ సెక్రటరీ రేవెల్లి రాజశేఖర్ అన్నారు. గుర్తింపు కాల పరిమితి ముగిసిపోయిందని, అన్ని జాతీయ కార్మిక సంఘాలను సమానంగా చూడాలని అడ్రియాల గని మేనేజర్ మెమోరాండం అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ గోసిక అశోక్, మైన్ మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ వంశీ, ట్రెజరర్ దస్తగిరి, సీనియర్ నాయకులు రమేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ హుస్సేన్, సంతోష్, వెంకట్ స్వామి, సుధీర్, రాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత కేంద్ర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీడీవో రామకృష్ణ

**- బ్యాంకు సేవలను ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి - సర్పంచ్ రామకృష్ణ**

**సూర్య కోరుట్ల రూరల్**

గ్రామ స్థాయిలో భారత ప్రభుత్వ జన సురక్షా భీమా పథకాలైన ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన మరియు ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన అవగాహన కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో రామకృష్ణ ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల నూతన సంవత్సర క్యాలెం డర్ ను ఆవిష్కరించి బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, పిఎం ఎస్బీ వై, పిఎం జె జెబివై ఇన్సూరెన్స్ లు తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా అయిలాపూర్ సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ ఏదైనా బ్యాంక్ లో లేదా పోస్టాఫీసు లో ఖాతా కలిగి ఉండి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారందరూ



ఈ పథకాలకు అర్హులని చెప్పారు. అలాగే అటల్ పెన్షన్ యోజన,సుకన్య సమృద్ధి యోజన, జన్ ధన్ ఖాతా, ఆర్బీఐ డిఇఎ ఎఫ్యూ ఎన్డీ క్లెయిమ్ చేయని డిపాజిట్ ఖాతాల గురించి మరియు అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజులకు,లింకులకు ఎవరూ స్పందించవద్దని, వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని అలాగే ఒకవేళ సైబర్ మోసాల వల్ల డబ్బులు కోల్పోయినట్లు ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని కోరారు. సహజ మరణం మరియు ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీకి భారత ప్రభుత్వం నమోదు చేయించుకోబడిన బ్యాంక్ ఖాతాలో రెండు లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అవయవం కోల్పోయిన సందర్భం ఉన్నట్లయితే ఒక లక్ష రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సౌమ్య ,వార్డు సభ్యులు,తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిబ్బంది శిరీష, మహేశ్వరి,మహేష్,సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ లు నాగేంద్ర ప్రసాద్, నవీన్ ,పంచాయతీ కార్యదర్శి నవీన్, కారోబార్ అశోక్ గ్రామ వివోఏలు,ఆశా కార్యకర్తలు,మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రభుత్వం అండా....

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల**

దివ్యాంగులకు అవసరమైన స్కూటీలు బ్యాటరీ వాకర్స్ బ్యాటరీ సైకిల్స్ ల్యాప్ టాప్ 5జి ఫోన్ వంటి ఉపకరణాలను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు ఈ సందర్భం గా కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పలువురు దివ్యాంగులకు ఉపకరణా లను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జగిత్యాల జిల్లాకు చెందిన ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్ షాదికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని దివ్యాంగులు ఆత్మగౌరవంతో



జీవించాలనేదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు ఉచిత ఉపకారణాలు స్కూటీ లు బ్యాటరీ వాకర్స్ బ్యాటరీ సైకిల్ పంపిణీ వారి జీవితాల్లో మార్పు తీసుకొస్తుందని దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో ఎదగాలని కోరుకుంటున్నానన్నారు ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలుతున్నాయని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే లబ్ధి చేకూరేలా మరిన్ని ఉపకరణాలను త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు దివ్యాంగుల అవసరాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను రూపొందిస్తుందని తెలిపారు ఇందులో భాగంగా కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల కు 13 మెట్పల్లి 9 మల్లాపూర్ 15 ఇబ్రహీంపట్నం 4 ఉపకరణాలు రాగా అందులో 22 స్కూటీలు 7 బ్యాటరీ సైకిల్ 8 వీల్ చైర్ 3 ల్యాప్ టాప్ ఒక 5జి ఫోన్ వచ్చినట్లు జువ్వాడి కృష్ణారావు తెలియజేశారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు అజీజ్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్ నాయకులు రిజ్వాన్ పాషా చిట్యాల లక్ష్మీనారాయణ తెడ్డు విజయ్ వెంకటస్వామి వాసిద్ ముజ్జు దివ్యాంగుల జిల్లా ఉపాధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ రావు ముజ్జు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఉపకరణాలు పొందిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎలిగేడు మండలంలో సీఎం టార్చ్ ర్యాలీ

**ఎలిగేడు**




ఎలిగేడు మండలం కేంద్రంలో శనివారం సీఎం కప్ రెండవ ఎడిషన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన టార్చ్ ర్యాలీ నీ అంబేద్కర్ చౌరస్తాన్ నుండి జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ వరకు సీఎం కప్టార్చ్ ర్యాలీ ఘనంగా నిర్మించారు. ఈ టార్చ్ ర్యాలీ సందర్భంగా ఎలిగేడు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు సీఎం కప్ ద్వారా గ్రామీణ స్థాయిలో క్రీడలకు ప్రోత్సాహం లభిస్తోందని, యువత శారీరక దృఢత్వంతో పాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని తెలిపారు. టార్చ్ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగి విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమ ంలో అధికారులు తాసిల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కర్ రావు, జిల్లా యువజన క్రీడల అధికారి సురేష్, జెడ్పీటీసీ ప్రిన్సిపాల్ దేవేందర్ రావు , గ్రామ కార్యదర్శి అంజలి,సర్పంచులు కప్పల ప్రవీణ్, పల్లెర్ల వెంకటేష్ గౌడ్, రంగు లత - శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ రాజేశ్వర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, ప్రణయ్, శ్రీకాంత్, కుమార్, సతీష్, పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై గళమెత్తండి

**- ఈ నెల 19న కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి**

**సూర్య,వీణవంక**



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 19న నిర్వహించనున్న కలెక్టరేట్ ధర్నాను జయ ప్రదం చేయాలని నాయ కులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన జీపు జాత శనివారం వీణవంక మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియూ మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ జాతాకు ఘన స్వాగతం పలికారు. జాతాను ఉద్దేశించి సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, విత్తన సవరణ బిల్లు, విద్యుత్ సవరణ - 2025 బిల్లులను వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, కేంద్ర ప్రభుత్వ మోసపూరిత విధానాలను, పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న తీరును ప్రజలకు వివరించి, వారిని చైతన్య పరిచేందుకే ఈ రెండు రోజుల జీపు జాతా నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఇప్పటికైనా కేంద్రం తన మొండి వైఖరిని వీడకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ అనుబంధ సంఘాల నాయకులు మద్రి రవీందర్, మహంకాళి కొమరయ్య, తడిగొప్పల రాజయ్య, మంత్రి రవి, డి. వెంకటేష్, శంకర్, రమేష్, తదితర కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపాక గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గూడ బాబు

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామశాఖ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు గూడ బాబు నియమాకం అయినట్లు మండల పార్టీ అధ్యక్షుడు కోమటి రెడ్డి భాస్కర్ రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. మనకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అనుమతి తో మండల్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి గూడ బాబుకు నియామక పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో రేపాక సర్పంచ్ కాత మల్లేశం, ఉపసర్పంచ్ మహేష్, లింగంపెల్లి శేఖర్, మాసం శ్రీధర్ లు పాల్గొన్నారు. తన నియమాకానికి సహకరించిన మాజీ ఎంపీపీలు రమణా రెడ్డి, ఐలన్న, మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఇండియన్ ఐకాన్ పురస్కారానికి ఎంపిక

**- 25న పురస్కారం అందుకోనున్న బొంగు మల్లేశం యాదవ్**

**సూర్య గంభీరావుపేట**




ఇండియన్ ఐకాన్ పురస్కారానికి గంభీరావుపేట మండలం నర్మాల గ్రామ యువరైతు మహానంది అవార్డు గ్రహీత, బొంగు మల్లేశం యాదవ్ ఎంపికయ్యారు. స్వామి వివేకా నంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా వరంగల్‌లో ఈ నెల 25న ఇండియన్ ఐకాన్ పురస్కారం తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ అఫ్ రికార్డ్స్ వారు ప్రధానం చేయనున్నారు. గత కొంతకాలంగా సేంద్రియ వ్యవసాయ రంగంలో అధునాతన పద్ధతులతో దాదాపు 20 రకాల కూరగాయల సాగు చేస్తూ రాణిస్తున్నందుకు వారి సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశామని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డు కు ఎంపిక కావడం పై మిత్రులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దులికట్ట గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో వంశీ జట్టు విజయం

**-టీ10 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా**

**సూర్య - ఎలిగేడు**




మండలంలోని దులికట్ట శనివారం గ్రామంలో సంక్రాంతి పండుగ సంబ రాల్లో భాగంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బిర్యాని సెంటర్ నిర్వహణలో గ్రామస్థాయి టీ10 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో గ్రామానికి చెందిన క్రీడాకారులు మొత్తం ఏడు జట్లుగా విడిపోయి ఉత్సాహంగా పోటీ పడ్డారు. విజేత జట్టుకు గ్రామ సర్పంచ్ మారం కొమురయ్య చేతుల మీదుగా ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపు--ఓటములు సహజమని, క్రీడాకా రులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. క్రీడలు మానసిక ఆనందాన్ని అందించడమే కాకుండా స్నేహభావాన్ని పెంపొంది స్తాయని తెలిపారు. గ్రామ క్రీడాకారులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. విన్నర్ జట్టుకు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బిర్యానీ సెంటర్ భూసారపు తిలక్ గౌడ్ రూ.5,016 నగదు బహుమ తిని అందజేశారు. ఈ కార్యక్రమంలో , వార్డు సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, సీనియర్ క్రీడాకారులు మెరుగు రాజు గౌడ్, గీస మహేందర్, ఆర్గనైజర్లు రంగు శ్యామ్ గౌడ్, ఆవుల మనోజ్, ఇరుగు రాళ్ల వంశీతో పాటు పలువురు క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బూత్ నిర్మాణ అభియాన్, మండల కార్యశాల సమావేశం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాలోత్ లక్పతి శనివారం నిర్వహి ంచిన బూత్ నిర్మాణ అభియాన్, మండల కార్యశాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గరిపెల్లి ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు. బట్టు పీర్య. మాజీ మండల అధ్యక్షులు బోడ మల్లేశం. బూత్ అధ్యక్షులు. మాలోత్ ప్రకాష్ బానోత్ తిరుపతి. కేలోత్ రమేష్. బోడ వెంకటేష్ భూక్యా అరవింద్. భూక్య నవీన్ దర్శింగ్. తౌటు రాజు. భూక్యా గజన్. రంజిత్. భూక్య మహేందర్. నగరపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అరైవ్ అలైవ్ అవగాహన పోటీలు

## - కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా బహుమతుల ప్రధానోత్సవం

**సూర్య కరీంనగర్**

ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించి, రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్ (ARRIVE ALIVE) కార్యక్రమంలో భాగంగా ఈరోజు కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ప్రత్యేక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం గురించి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కరీం ఉల్లాఖాన్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై చిన్నతనం నుండే అవగాహన ఉండాలనే ఉద్దేశంతో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులకు వ్యాసరచన మరియు రంగోలి (ముగ్గుల) పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. రోడ్డు భద్రత



అంశంపై వ్యాసరచన, ట్రాఫిక్ సిగ్నల్స్, నిబంధనలను ప్రతిబింబించేలా రంగోలి పోటీలు నిర్వహించారు. నగరంలోని వివిధ పాఠశాలల నుండి సుమారు 200 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలను ఎంపిక చేసి, వారికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను పాటించడమే కాకుండా, తమ తల్లిదండ్రులకు మరియు ఇరుగుపొరుగు వారికి కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. 'అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించడమే పోలీసుల లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ విభాగం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఎంసి ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

## - మండల నాయకుల సంబరాలు

**సూర్య - కథలాపూర్**



ముంబయి మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించడంతో మండల అధ్యక్షుడు మారుతి ఆధ్వర్యంలో నాయకులు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు రాచమడుగు వెంకటేశ్వర రావు, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ముంబయి మున్సిపల్ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించి చరిత్ర సృష్టించిందని, రానున్న తెలంగాణ మున్సిపల్ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్, సరెడ్డ రవి, కథలాపూర్ మహేష్, బిద్రి సత్యం, కాషోజీ ప్రతాప్, జిల్లా సత్యనారాయణ, యాటకర్ల అశోక్, దండిక లింగం, అల్లకొండ నవీన్, వొడ్డాటి సునీల్, ఆరే శివ, వీరేందర్, రాజేష్, రవి, నవీన్, కల్లెడ ప్రసాద్, జెలందర్, సాయిరెడ్డి, లింగమూర్తి, కిషోర్, సాయి, కమలాకర్ గంగాధర్, లక్ష్మినర్సయ్య, వినోద్, శ్రీకాంత్, నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం




సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందన సీఎం కప్ 20256 టార్చ్ ర్యాలీని ఎస్సై వేముల లక్ష్మణ్, ఇన్చార్జి ఎంపీడీవో శ్రీలేఖ, సర్పంచ్ సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అరుణ్, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీఎం కప్ 2026 క్రీడా వల్ల గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "సీఎం కప్ 2026 "క్రీడా పోటీలకు సంబంధించిన ర్యాలీ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వేముల లక్ష్మణ్, ఇన్చార్జి ఎంపీడీవో శ్రీలేఖ, సర్పంచ్ సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అరుణ్, పోలీస్ సిబ్బంది విద్యాశాఖ అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ ను అందించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

2017 నుండి ఆర్టీసీలు వివిధ హోదాల్లో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని శనివారం రిటైర్డ్ ఉద్యోగులు డిపో మేనేజర్ కు వినతిపత్రం ఇచ్చారు. సిరిసిల్ల ఆర్టిసి డిపో మేనేజర్‌కు రిటైర్డ్ ఉద్యోగులు వినతి పత్రం ఇచ్చారు. 2017 నుండి ఇప్పటివరకు రిటైర్మెంట్ అయిన వారందరికీ ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ ఏవి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్మెంట్ అయ్యి తొమ్మిది సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం నుండి రావాల్సిన గ్రాడ్యుటీ లీవ్ ఎన్కాష్మెంట్ సిసిఎస్ సెటిల్మెంట్లు కాలేదని అన్నారు. తొమ్మిది సంవత్సరాలు గా బెనిఫిట్స్ రాకపోవడంతో రిటైర్డ్ ఉద్యోగుల మంతా అప్పుల పాలై అధిక వడ్డీలు చెల్లించలేక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. అనారోగ్యం బారిన పడితే హాస్పిటల్లో చూపించుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని తామందర్నీ గుర్తించి సకాలంలో రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ అన్ని చెల్లించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.లక్ష్మణ్, డి.రాజేశ్వర్, టి.దేవయ్య, బి.శంకరయ్య, జిఆర్ జి రావు, నక్క మనోహర్, కృష్ణ, అలీ, యాదగిరి, నర్సయ్య, భూషణం, పరమేశ్వర్ తదితరులు ఉన్నారు.

# సీఎం కప్ రెండో విడత క్రీడా జ్యోతి ర్యాలీ

**సూర్య ఎండపల్లి**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, యువతలో సామర్థ్యాలను అభివృద్ధిపరుచుటకు, క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందించే విధంగా అలాగే క్రీడల్లో గ్రామీణ పల్లెల్లో ఉన్న క్రీడాకారులను, వెలికి తీయడమే లక్ష్యంగా ఎండపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున క్రీడా జ్యోతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి దొంద కృపాకర్, మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ మాట్లాడుతూ, ఈ కార్యక్రమము ద్వారా గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీయడం, జాతీయస్థాయిలో తెలంగాణను క్రీడలలో అగ్రగామిగా నిలపడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బాక్సింగ్ కోచ్ నవీన్ ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణవేణి, ప్రాథమిక,ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ యువత పాల్గొన్నారు.

# జిల్లాను రద్దు చేస్తే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం

## - మారవేణి రంజిత్ కుమార్


**సూర్య సిరిసిల్ల టౌన్**



పోరాడి సాధించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లాను రద్దు చేస్తే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధపడతామని జిల్లా ఉద్యమకారుడు మారవేణి రంజిత్ కుమార్ హెచ్చరించారు. జిల్లా కేంద్రములో ప్రెస్ క్లబ్‌లో జిల్లా ఉద్యమకారుడు మారవేణి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. జిల్లా ఏర్పాటుతోనే అన్ని రంగాలలో ఈమాత్రం అభివృద్ధి సాధ్యమైందనీ, అభివృద్ధి బాటలో నడుస్తున్న జిల్లాను రద్దు చేస్తే అభివృద్ధికి దూరం చేయడమేనని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను రద్దు చేస్తామంటే కాంగ్రెస్ పార్టీని జిల్లా నడి ఒడ్డున వంద గజాల గోతి తీసి పత్తిపెడుతమని హెచ్చరించారు. జిల్లా ఏర్పాటు చేయాలనీ ఉద్యమం చేస్తే మద్దతు తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పుడు ఎలా రద్దు చేయాలని కుట్ర చేస్తున్నాడనీ ప్రశ్నించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను రద్దు చేస్తే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఉద్యమాల గడ్డ సిరిసిల్ల నుండి మరో పోరాటం తప్పదనీ, జిల్లాను రద్దు చేస్తే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు రోడ్ల మీద తిరిగే పరిస్థితి ఉండదని రంజిత హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సమానపల్లి ప్రశాంత్, అక్కేమ్ నాగ రాజు, గొండ్లే తిరుపతి, బేకు మధు, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష షెడ్యూల్ విడుదల

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష షెడ్యూల్ విడుదల అయ్యిందని ప్రిన్సిపాల్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28 నుండి ఫిబ్రవరి 28 వరకు పరీక్షలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట మండలాల విద్యార్థిని విద్యార్థులు వీర్నపల్లి మోడల్ స్కూల్ ఆరవ తరగతిలో వంద సీట్లు ఏడవ తరగతి ఎనిమిదవ తరగతి పదవ తరగతి లో మిగిలిన సీట్లు ప్రవేశ పరీక్ష తేదీ 19 ఏప్రిల్ 2026 రోజున వీర్నపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఉంటుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. దరఖాస్తు రుసుము ఓసి 200 రూపాయలు బిసి, ఎస్టి మిగతా వారికి 125 రూపాయలు ఉంటుందని ఈ వెబ్సైట్లో https:// tgms.telangana.gov.in అప్లై చేసుకోవచ్చని తెలిపారు.

# ఆర్మీలో ఎంపికైన యువకుడికి ఘన సన్మానం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం లోని బావుసాయిపేట గ్రామానికి చెందిన పంబ పవన్ భారత ఆర్మీ ఉద్యోగానికి ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా పవన్‌ను శాలువా, పూలమాలలతో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామం నుంచి యువకులు ప్రభుత్వ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాలకు ఎంపిక కావడం ఎంతో హర్షణీయమని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువు, క్రమశిక్షణ, లక్ష్య సాధనపై దృష్టి సారిస్తే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. పవన్‌ను ఆదర్శంగా తీసుకొని మరిన్ని యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొని పవన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పంచాయితీ సిబ్బందికి దుస్తువులు,సేఫ్టీ గ్లౌజులు అందజేత

**సూర్యకోనరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం భూక్యా రెడ్డి తండా గ్రామపంచాయితీ సిబ్బందికి, పారెస్ట్ వాచర్లకు సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్ దుస్తువులు,సేఫ్టీ గ్లౌజులు శనివారం అందజేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామంలో నిత్యం గ్రామ పరిశుభ్రత కోసం శ్రమించే గ్రామ సిబ్బందికి దుస్తులు ఇచ్చి, వాటితో పాటు వారి సేఫ్టీ కోసం పనిచేయగా వేసుకువడానికి చేతులకు గ్లౌస్ లు అందించారు. అదేవిధంగా గ్రామ అటవీ ప్రాంతంలో అడవిని సంరక్షించడానికి పని చేసే వాచర్లకు దుస్తువులు అందజేశారు. గ్రామ సిబ్బంది, వాచర్లు సర్పంచ్ నరేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లకావత్ రాజు, దేవేందర్, నారాయణ,రవి, బాల్రాజు తదితరులు పాల్గొన్నారు.

# నోబెల్ హై స్కూల్ కరస్పాండెంట్ మోహన్ రాజాకు డాక్టరేట్

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్దకల్వల నోబెల్ హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీ ఎర్రోజు మోహన్ రాజా కు గ్లోకల్ యూనివర్సిటీ (న్యూఢిల్లీ) డాక్టరేట్ ప్రదానం చేసి ఘనంగా సత్కరించింది. బోటనీ విభాగంలో గత ఐదు సంవత్సరాలుగా మంచి నీటి కుంటలపై విస్తృత పరిశోధన నిర్వహించారు. మోహన్ రాజా ఈ అంశంపై అనేక పరిశోధనా పత్రాలను జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సులలో సమర్పించారు. "Examining Freshwater Swamp Conservation Strategies: Difficulties and Potential Solutions" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను గ్లోకల్ యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసింది. అంతేకాకుండా కాకతీయ యూనివర్సిటీ, వరంగల్ నుండి 2019లో ఎం.ఫిల్ పూర్తి చేసి, ప్రొఫెసర్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో పీహెచ్.డి పూర్తి చేసిన సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు మరియు నోబెల్ హై స్కూల్ సిబ్బంది ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

# తాళ్లకొత్తపేటలో గ్రామసభ

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని తాళ్లకొత్తపేట గ్రామంలో సర్పంచ్ ధ్యావనపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో పంచాయితీ పాలకవర్గం, గ్రామస్తులందరు పాల్గొని గ్రామాభివృద్ధి, ప్రణాళికలు, బడ్జెట్, సంక్షేమ పథకాల అమలు వంటి విషయాలపై చర్చించారు. అనంతరం గ్రామంలో వీధి దీపాలు అమర్చడం, మురుగు కాల్వలు, డ్రైనేజీలు శుభ్రం చేసి బ్లీచింగ్, దోమల మందు పిచికారి చేయించాలని, మహిళా సంఘాలకు భవన నిర్మాణం కోసం స్థలం కేటాయింపు, పలు అభివృద్ధి పనుల పై చర్చించి అందరి సంక్షేమం లో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధ్యావనపల్లి సుధాకర్, ఉపసర్పంచ్ రంగు శ్రీకాంత్, వార్డు సభ్యులు ధర్మాన్ని స్వప్న, కోలా లచయ్య, కాళ్ల సారవ్వ, ధ్యావనపల్లి నరేష్, గుండా స్రవంతి, ఎల్మాటూరి లక్ష్మీ రాజం, స్వామి, పంచాయితీ సెక్రటరీ మహేందర్, ఎఫ్ ఎ తిరుపతి, సీఏ నిర్మల, ఏ డబ్బ్యూటి సత్తెమ్మ, ప్రేమసాగర్, శ్రీధర్, నరేష్, ఎస్ హెచ్ జి మహిళలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.